చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





**Voice of the leader**

ఎన్నికల ముందు యువతకు అనేక హామీలిచ్చివారి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వారి నెత్తిన భస్మాసుర హస్తం పెట్టారు. జగన్‌రెడ్డి దొల్ల పరిపాలనలో యువతకి ఉపాధి కల్లగా మిగిలిపోయింది. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానంటూ యువతను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చి ఐదేళ్ల పరిపాలన ముగుస్తున్నా.. ఎలాంటి జాబ్ క్యాలెండర్ విడుదల చెయ్యకుండా నిరుద్యోగులను వంచించారు. వచ్చే ఎన్నికల్లో యువతే వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలి. - చంద్రబాబునాయుడు

## పలాస పరువు తీస్తున్న మంత్రి సీదిరి

- రామ్మోహన్‌నాయుడు

7

## జగన్ మేనమామ కాదు కంసమామ: పట్టాభి

10

## బటన్ నొక్కారు సరే.. ఆసరా సాయం ఏదీ?

ఆచంట సునీత

10

## దమ్మున్న నాయకుడు లోకేష్



6

అధికారంలోకి వచ్చాక

## ఏటా డీఎస్సీ

ఇచ్ఛాపురం సభలో లోకేష్

5

జీడిరైతులను

## ఆదుకుంటాం

పలాస శంఖారావం సభలో లోకేష్

# బాబు ఉద్యోగాలిస్తే.. జగన్ గంజాయి తెచ్చాడు



- సెజ్ ఏర్పాటు చేసి మరిన్ని ఉద్యోగాలు ఇస్తాం
- ఊరికో ప్యాలెస్ కట్టుకున్న జగన్.. ఉత్తరాంధ్రకు చేసిందేమిటి?
- టీడీపీ - జనసేన ప్రభుత్వం వచ్చాక వలసలు లేని ఉత్తరాంధ్ర
- శ్రీకాకుళం జిల్లాకు జగన్ ఇచ్చిన 60 హామీల సంగతేంటి
- ఉత్తరాంధ్రకు పట్టిన శని జగన్
- జగన్ విముక్త ఏపీనే అందరి లక్ష్యం
- విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం కానివ్వం
- అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహిస్తుంది
- టెక్కలి 'శంఖారావం' సభలో లోకేష్

యువనేత శంఖారావం మొదలైంది. వైసీపీ దుష్టమూకను రాష్ట్రంనుంచి తరిమికొట్టేందుకు -యువనేత సంకల్ప యాత్ర ఆరంభమైంది. పోరాటాల పురిటిగడ్డ ఉత్తరాంధ్ర అంచులనుంచి దేశం దండు వెంటొస్తుంటే.. దండయాత్రకు ఉపక్రమించాడు లోకేష్. బలవంతపు సభలతో బలుపు చూపించాలని ప్రయత్నించిన వైసీపీ వెన్ను వణికేలా.. సంక్షేమ ప్రగల్భాలు పల్లించిన జగను దిమ్మతిరిగేలా.. దిక్కులు పిక్కటిల్లే శంఖారావం మొదలైంది. వైసీపీది బలుపుకాదు వాపు అని తన వాగ్దాటితో నిరూపిస్తూనే.. సమయస్ఫూర్తి చమత్కారాలతో యువనేత లోకేష్ వైసీపీ దండును చీల్చి చెండాడాడు. సంక్షేమం గురించి దాంబికాలు చెప్పుకున్న ముఖ్యమంత్రి మెదడు స్థంభించేలా.. - అభివృద్ధిమీద ప్రశ్నల పరంపర కురిపించాడు. ఊరికో ప్యాలెస్ కట్టుకున్న సీఎం జగన్ ఉత్తరాంధ్రకు ఏమిచ్చాడో చెప్పాలంటూ నిలదీశాడు. వైసీపీ నీచ నికృష్ట రాజకీయాన్ని దునుమాడుతూనే -స్థంభించిన ప్రగతి చక్రాలు మళ్లీ ముందుకు కదలాలంటే.. తెలుగుదేశంతో కలవాలంటూ పిలుపునిచ్చాడు. తొలిరోజు పలాస, టెక్కలి, ఇచ్ఛాపురం నియోజకవర్గాల ప్రజలను కలుసుకుని, కలుపుకుని ముందుకు కదిలాడు.

2

29

## కౌంట్‌డౌన్ కామెంట్రీ



పాఠ్యపుస్తకాల ముద్రణనూ వదలని వైసీపీ అవినీతి చీడ పురుగులు. టెండర్ల పేరుతో రూ.120 కోట్ల అవినీతికి స్కెచ్. కమీషన్ల కోసమే పాత విధానాన్ని రద్దు చేసి కొత్త విధానం.

కోట్లమీద కోట్లనిచ్చు
కమీషన్ల టెండర్లు!
వైసీపీ పాలనలో
వందలాది వందర్లు!!

నాసిరకం పేపరుపై
నీతి కథల పాఠాలు
విద్యార్థుల పుస్తకాలె
జగను నోట్ల కట్టలు!!

ఒకటా.. రెండా.. వామ్మో
వందకోట్ల స్కాము..
భీ'బొత్స'ల సేవమెచ్చి
జగనిచ్చిన గిఫ్ట్ తూము!

రాష్ట్రానికి పట్టినండి
వైసీపీ చెదపురుగులు..?
దొరికినంత దొలుచుకునే
రాజకీయ పుంగవులు!!

-మహాదేవ

# రాష్ట్రంలో మార్పు తేవాలి

- ప్రజలే సారథులుగా అర్జునుడు చంద్రబాబును గెలిపించాలి
- రాష్ట్ర, దేశ ప్రగతికి బాబు నాయకత్వం అవసరం: జస్టిస్ గోపాల గౌడ

- అన్ని వర్గాల ఉన్నతి కోసం కష్టపడ్డ చంద్రబాబు
- రాజ్యాంగ లక్ష్యమైన సామాజిక న్యాయం కోసం కృషిచేసిన బాబు
- ప్రజల కోసం కలలు కని సాకారం చేయగలిగిన 'మహా స్వాప్నికుడు' చంద్రబాబు
- బాబు ఆలోచనలు రాష్ట్రానికి, దేశానికి ఎంతో మేలు చేశాయి
- తేదేపా అధినేతపై పుస్తకాన్ని విడుదల చేసిన న్యాయమూర్తి

4



చైతన్యరథం

## బాబు ఉద్యోగాలిస్తే

# జగన్ గంజాయి తెచ్చాడు

- సెజ్ ఏర్పాటు చేసి మరిన్ని ఉద్యోగాలు ఇస్తాం
- ఊరికో ప్యాలెస్ కట్టుకున్న జగన్..ఉత్తరాంధ్రకు చేసిందేమిటి?
- టీడీపీ - జనసేన ప్రభుత్వం వచ్చాక వలసలు లేని ఉత్తరాంధ్ర
- శ్రీకాకుళం జిల్లాకు జగన్ ఇచ్చిన 60 హామీల సంగతేంటి
- ఉత్తరాంధ్రకు పట్టిన శని జగన్
- జగన్ విముక్త ఏపీనే అందరి లక్ష్యం
- విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం కానివ్వం
- అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహిస్తుంది
- టెక్కలి 'శంఖారావం' సభలో లోకేష్



టెక్కలి: ఊరికో ప్యాలెస్ కట్టుకున్న సీఎం జగన్ ఉత్తరాంధ్రకు ఏం చేశారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రశ్నించారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం వచ్చాక వలసలు లేని ఉత్తరాంధ్రగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు. ఉత్తరాంధ్రలో సెజ్ ఏర్పాటు చేస్తామని..దాని ద్వారా ఉద్యోగాలు ఇచ్చిన తర్వాతే తిరిగి ఓట్లు అడుగుతామని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రకు పట్టిన శని జగన్ అని... జగన్ విముక్త ఏపీనే అందరి లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. శంఖారావం పర్యటనలో భాగంగా ఆదివారం శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో ఏర్పాటుచేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ.... 'ఉత్తరాంధ్ర అమ్మలాంటిది.. అమ్మప్రేమకు కండీషన్స్ ఉండవు. ఉత్తరాంధ్రుల ప్రేమాభిమానాలకు కూడా కండీషన్స్ లేవు. పోరాటాలకు మారుపేరు శ్రీకాకుళం జిల్లా. గరిమెళ్ల సత్యనారాయణ, సర్దార్ గౌతు లచ్చన్న, ఎర్రన్నాయుడు పుట్టిన నేల ఇది. జగన్‌ను చూస్తే జాలేస్తోంది...పదేపదే సిద్ధం అంటున్నారు.దేనికి సిద్ధం... నువ్వు జైలుకు వెళ్లడానికి సిద్ధమా.? మేము అందరం కలిసి నిన్ను జైలుకు పంపడానికి మాత్రం సిద్ధం. శ్రీకాకుళం జిల్లాకు జగన్ 60హామీలిచ్చారు.. ఒక్క హామీనైనా అమలు చేశారా? ఒక్క సాగునీటి ఒక్క ప్రాజెక్టునైనా పూర్తి చేశాడా? వంశధార, తోటపల్లి కడి, ఎడమ కాల్వలు పూర్తి చేస్తామని చెప్పి మోసం చేశాడు. నాగావళి కరకట్ట పనులు కూడా పూర్తి చేస్తామని చేయకుండా మాట తప్పాడని లోకేష్ విమర్శించారు.

### గంజాయి కేపిటల్‌గా విశాఖ

చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు విశాఖను జాబ్ కేపిటల్‌గా తీర్చిదిద్దితే జగన్ గంజాయి కేపిటల్‌గా మార్చారు. విశాఖరైల్వే జోన్‌కు స్థలం కేటాయించలేదు. మూతపడిన షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తానని మాటిచ్చాడు.. ఒక్కటన్నా తెరిపించాడా.? విశాఖపట్నం అభివృద్ధి చెందడానికి కారణం ఉక్కుఫ్యాక్టరీ. ఎంతోమంది పోరాడి ఉక్కుఫ్యాక్టరీ తీసుకొచ్చారు. కానీ జగన్ అధికారంలోకి వచ్చాక ప్రైవేట్ సంస్థలతో లాలూచీ పడి దాన్ని ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నాడు. ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేట్ పరంకానివ్వం...అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించేలా చేస్తాం. బాపట్లలో బీసీ బిడ్డ అమర్నాథ్ గౌడ్ నోట్లో పేపర్లు కుక్కి పెట్రోల్ పోసి నిప్పు అంటించి చంపారు. బీసీ బిడ్డలను చంపడానికి మీరు సిద్ధమా జగన్? మాస్క్ అడిగినందుకు దళిత డాక్టర్ సుధాకర్‌ను పిచ్చోడిని చేసిచంపారు. దళితులను చంపడానికి మీరు సిద్ధమా జగన్? పలమనేరులో మైనారిటీ బాలిక మిస్బా బాగా చదువుతుంది.వైసీపీ నేత కుమార్తె మొదటి స్థానంలో రావాలనే కుట్రతో మిస్బాకు టీసీ ఇవ్వడంతో వేదనతో ఆ బాలిక చనిపోయింది... మైనారిటీలను చంపడానికి మీరు సిద్ధమా జగన్.? సొంత బాబాయినే లేపాశాడు. ఇంకెంతమంది కుటుంబసభ్యులను లేపడానికి, రాష్ట్రాన్ని నాశనం చేయడానికి జగన్ సిద్ధం?

రాష్ట్రాన్ని మళ్లీ సర్వనాశనం చేసేందుకు మీరు సిద్ధమా జగన్? విశాఖలో భూ కుంభకోణాలకు అడ్డుపడ్డారని ఎమ్మార్వో రమణయ్యను కొట్టి చంపారు. బాపట్ల జిల్లాలో రైతు భరోసా కేంద్రాల్లో పనిచేసే పూజిత ఆత్మహత్యకు వైసీపీ నేతలే కారణం. ఎరువులు తీసుకెళ్లి డబ్బులివ్వలేదు.. డబ్బులు తీసుకురావాలని ఉన్నతాధికారులు ఒత్తిడి తీసుకురావడంతో ఆమె ఉరేసుకుని చనిపోయారు. విజయనగరంలో వైసీపీ నేతలు సిమెంట్ తీసుకెళ్లి తిరిగి ఇవ్వకపోవడంతో జేఈ రామకృష్ణ కార్యాలయంలోనే ఫ్యాన్‌కు ఉరేసుకుని చనిపోయారు. రాష్ట్రంలో అధికారుల పరిస్థితి ఇలా ఉంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని లోకేష్ ప్రశ్నించారు.

### జగన్ పేదవాడా?

కొత్తగా డీఎస్సీ నాటకానికి జగన్ శ్రీకారం చుట్టారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 23 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని హడావుడిగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి, 6100 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని చెప్తున్నారు. గతంలో ఎన్టీఆర్, చంద్రబాబు కలిసి 1.70 లక్షల టీచర్ పోస్టులు భర్తీ చేశారు. టీడీపీ వచ్చాక యేటా డీఎస్సీ నిర్వహిస్తాం. తాను పేదవాడి నని జగన్ పదేపదే అంటున్నారు..వినడానికి ఇదిఎంతో వితంగా ఉంది. జగన్‌కు మైతోమేనియా సిండ్రోమ్ అనే జబ్బు ఉంది.దీని ప్రకారం ఉన్నది లేనట్లు...లేనది ఉన్నట్లు చెప్తారు. సాక్షి టీవీ, పత్రిక,సిమెంట్ కంపెనీ, పవర్ కంపెనీలు ఎవరివి. లక్ష రూపాయల చెప్పులు వేసుకుని తిరిగే వీళ్లు పేదలు అవుతారా.? వెయ్యి రూపాయల ఖరీదైన బాటిల్ నీళ్లు తాగేవాడు పేదవాడు అవుతాడా? షర్మిళనుచూస్తే బాధేస్తోంది.2019కి ముందు అన్న విడిచిన బాణం అన్నారు.కానీ ఇప్పుడు తల్లిని, చెల్లిని జగన్ గెంటేశారు.తనకు ప్రాణభయంఉందని జగన్ బాబాయ్ వివేకానందరెడ్డి కుమార్తె సునీతారెడ్డి భయపడుతోంది. వీరికే ఇలా ఉంటే మహిళలకు రాష్ట్రంలో ఏ విధంగా రక్షణ ఉంటుందని లోకేష్ ప్రశ్నించారు.

### గాలికి కూడా పన్ను వేస్తాడు

జగన్ కట్టింగ్..ఫిట్టింగ్ మాస్టారు. బులుగు బటన్ నొక్కి రూ.10 వేస్తాడు..ఎర్ర బటన్ నొక్కి రూ.100 లాగేస్తాడు. 9 సార్లు విద్యుత్, 3 సార్లు బస్సు ఛార్జీలు పెంచాడు. ఆఖరికి ఇంట్లో ఉన్న కుక్కకు కూడా పన్ను వేస్తాడు ఈ జగన్. త్వరలో పీల్చే గాలికి కూడా పన్ను వేస్తాడు. పెళ్లి కానుక, చంద్రన్నబీమా, 6లక్షల పెన్షన్లు, అన్న క్యాంటీన్లు, పండుగ కానుకలు ఇలా సుమారు 100 సంక్షేమ పథకాలు రద్దుచేశాడు. టీడీపీ అధికారంలోకి వస్తే సంక్షేమపథకాలు రద్దుచేస్తామని వాలంటీర్లతో ప్రచారం చేయిస్తున్నారు. సంక్షేమాన్ని రాష్ట్రానికి పరిచయం చేసింది టీడీపీనే. రూ.2 లకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, హార్స్ పవర్ మోటార్ రూ.50లకే ఎన్టీఆర్ నాడు అందించారు.చంద్రబాబు సీఎం అయ్యాక కట్టెల పొయ్యితో మహిళలు ఇబ్బంది పడకూడదని దీపం పథకం ద్వారా గ్యాస్ అందించారు. అన్న క్యాంటీన్లు తీసుకొచ్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ రద్దు చేసిన సంక్షేమ పథకాలు అన్నీ మళ్లీ తీసుకొస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### వడ్డీతో సహా ప్రతిదీ చెల్లిస్తాం

టీడీపీ బలం కార్యకర్తలే. నాకు అక్కా చెల్లెళ్లు, అన్నా తమ్ముళ్లు లేరు. కానీ ఎన్టీఆర్ నాకు 60 లక్షల మంది అక్కలు, తమ్ముళ్లు, అన్నలు, కుటుంబ సభ్యులను అందించారు. 2014లో ఏ పార్టీలో లేని విధంగా సంక్షేమ నిధిని ఏర్పాటు చేశాను. రూ.100 కోట్లను ప్రమాద బీమా ద్వారా కార్యకర్తలకు అందించి ఆదుకున్నాం. చనిపోయిన కార్యకర్తల పిల్లలను భువనేశ్వరి చదివిస్తున్నారు. కానీ వైసీపీలో మాత్రం సొంత కార్యకర్తలపైనే కేసులు పెడుతున్నారు.. పసుపు జెండా చూస్తేనే ఒక పౌరుషం. గత నాలుగేళ్ల 10నెలలుగా అనేక రకాలుగా కార్యకర్తలను, నాయకులను వేధిస్తూ... ఇబ్బంది పెడుతున్నారు. అచ్చెన్నాయుడుపై 11కేసులు పెట్టారు.నాపై 22 కేసులు పెట్టారు. ఏ తప్పూ చేయని చంద్రబాబును 53 రోజులు అక్రమంగా జైల్లో పెట్టారు. స్కిల్ కేసులో 3వేల కోట్లు అవినీతి అన్నారు. తర్వాత రూ.270కోట్లు అన్నారు..ఇప్పుడు రూ.27కోట్లు అంటున్నారు. అందుకే అక్రమాలపై చర్చించేందుకు మేము సిద్ధం. ఏ తప్పూ చేయని కుటుంబం మాది. ఎవరన్నా జైలుకు వెళితే అక్రమాలు బయటకు వస్తాయి..కానీ చంద్రబాబును జైలుకు పంపితే ఆయన చేసిన మంచి పనులు బయటకు వచ్చాయి. 2019 నుండి 2024 వరకు ఎవరిపై ఎక్కువ కేసులు ఉన్నాయో వారికి నామినేటెడ్ పోస్టు ఇస్తా. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యేపై వంద కేసులు పెట్టారు. జీవో 70ద్వారా పోలీసుల పొట్ట కూడా జగన్ కొట్టాడు. అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో జీవో70 రద్దు చేస్తాం. అదనపు సరెండర్ లీవ్స్, ట్రావెల్ అలవెన్స్, సర్క్యుల్స్ ఏరియా అలవెన్స్ కూడా తిరిగి తీసుకొస్తాం. ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వకుండా జగన్ ఇబ్బంది పెడుతున్నారు. మన ప్రభుత్వం రాగానే ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలన్నీ చెల్లిస్తాం. ఏ అధికారులు అయితే చట్టాన్ని ఉల్లంఘించారో వారి పేర్లు ఎర్రబుక్ లో ఉన్నాయి..వడ్డీతో సహా ప్రతిదీ చెల్లిస్తాం. అధికారంలోకి రాగానే జ్యుడీషియల్ విచారణ వేసి డిస్మిస్ చేస్తాం. ఎర్రబుక్‌పై కొందరు భయపడుతున్నారు. నాపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టాలని అంటున్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారినే వదలనని చెప్పా...తప్పు చేయకపోతే ఎందుకు భయపడుతున్నారు.? చంద్రబాబును అరెస్టు చేసిన సమయంలో పవన్ రాష్ట్రానికి వస్తుంటే అడ్డుకున్నారు. టీడీపీ కార్యకర్తలు, జనసేన కార్యకర్తల ముసుగులో చిచ్చులు పెట్టేందుకు వైసీపీ కార్యకర్తలు ప్రయత్నిస్తున్నారు.

### సూపర్ సిక్స్‌ను ప్రతి ఇంటికీ చేర్చాలి

3,132కి.మీ పాదయాత్ర చేశాను. పవన్, చంద్రబాబు మాట్లాడుకున్నాక సూపర్ సిక్స్ ప్రకటించాం. నిరుద్యోగులకు 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు ఇస్తాం. ఉద్యోగం వచ్చేదాకా నెలకు రూ.3 వేలు భృతిఇస్తాం. తల్లికి వందనంద్వారా బడికి వెళ్లే ప్రతి బిడ్డకూ ఏడాదికి రూ.15వేలు ఇస్తాం. రైతులకు రూ.20వేలు పెట్టుబడి సాయంగాఇస్తాం. యేటా 3గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వబోతున్నాం. 18-59 ఏళ్ల వయసున్న మహిళలకు నెలకు రూ.15 ఇవ్వబోతున్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే వెసులుబాటు కల్పిస్తాం.సూపర్ సిక్స్ క్యాలెండర్‌ను ప్రతిఇంటికి చేర్చాల్సిన బాధ్యత అందరిపై ఉందని లోకేష్ అన్నారు.

### టీడీపీతోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి

ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసింది టీడీపీనే. నాగావళి-వంశధార నదులను అనుసంధానం చేసింది టీడీపీనే. ఉద్దానం కిడ్నీ బాధితులకు డయాలసిస్ కేంద్రంతో పాటు, పెన్షన్ కూడా మంజూరు చేసింది టీడీపీనే. తిత్లీ తుపాను సమయంలో బాధితులను ఆదుకుని 2 వారాల్లోనే నష్ట పరిహారం అందించాం.టెక్కలి టీడీపీ కంచుకోట. ఎన్టీఆర్ ఆనాడు టెక్కలి నుండి పోటీ చేసి గెలిచారు. ఆ ఘనతను అచ్చెన్నాయుడు ముందుకు తీసుకెళ్తున్నారు. టెక్కలిలో హ్యాట్రిక్ కొట్టబోతున్నాం. రూ.2 వేల కోట్లతో టెక్కలి అభివృద్ధి చేశాం. వంశధార మెయిన్ కెనాల్ లైనింగ్ పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాం. నాడు తాగునీటి సమస్య ఉన్నప్పుడు కుళాయిల ద్వారా నీటిని అందించారు. జనాభా పెరుగుతున్న దృష్ట్యా కుళాయిలు ఇంకా పెంచాలి. అందుకే అధికారంలోకి వచ్చాక ప్రతి ఇంటికి కుళాయి ద్వారా నీటిని అందిస్తాం. సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తామని లోకేష్ స్పష్టం చేశారు.



పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### ఓటుకు పోటు

[illegible]

# ..కన్నీటి గో(గూ)డు!



పేదల సొంతింటి కలను నిజం చేస్తామంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం -హామీని విస్మరించింది. టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందించకుండా హామీని తుంగలో తొక్కింది. పైగా లబ్ధిదారుల ఖాతాలలో గృహనిర్మాణాలకు టిడ్కో రుణాలు సేకరించడంతో, ఆ ప్రభావం లబ్ధిదారుల ఖాతాలపై పడుతుంది. ఇళ్లు రాలేదనాలో, బ్యాంకులు రుణాలు కట్టమంటున్నాయని లబ్ధిదారులు వాపోతున్నారు. టిడ్కో ఇళ్ల విషయంలో -ఓట్లేసిన జనాన్ని వైసీపీ సర్కారు మోసం చేసింది.

APTIDCO

[illegible]



-మణిశంకర్

## మాటకు మాట



రాష్ట్రంలో అభివృద్ధిని చూసి ప్రతిపక్ష నేతలు మాట్లాడాలి..

- మంత్రి ధర్మాన ప్రసాదరావు

కామన్ మ్యాన్:



కళ్ళున్నా చూడలేని వాళ్లని, వినపడినా వినలేని వాళ్లని, నిజం నటించే వాళ్లను ఏమనాలంటూ తమరే సెలవిచ్చారుగా. నిజమే..! రాష్ట్రంలో జగన్ సృష్టించిన విధ్వంసం మీలాంటి వారి కళ్లకు కనిపించడం లేదు. [illegible]

# రాష్ట్రంలో మార్పు తేవాలి

## ప్రజలే సారథులుగా అర్జునుడు చంద్రబాబును గెలిపించాలి

## రాష్ట్ర, దేశ ప్రగతికి బాబు నాయకత్వం అవసరం: జస్టిస్ గోపాల గౌడ







- అన్ని వర్గాల ఉన్నతి కోసం కష్టపడ్డ చంద్రబాబు
- రాజ్యాంగ లక్ష్యమైన సామాజిక న్యాయం కోసం కృషిచేసిన బాబు
- ప్రజల కోసం కలలు కని సాకారం చేయగలిగిన 'మహా స్వాప్నికుడు' చంద్రబాబు
- బాబు ఆలోచనలు రాష్ట్రానికి, దేశానికి ఎంతో మేలు చేశాయి
- తేదేపా అధినేతపై పుస్తకాన్ని విడుదల చేసిన న్యాయమూర్తి

విజయవాడ: అన్ని వర్గాల ప్రజల ఉన్నతి కోసం కలలు కని వాటిని సార్థకం చేయగలిగిన సమర్థుడు నారా చంద్ర బాబునాయుడు అని ఆయన సుదీర్ఘ ప్రజా జీవితంలో ఇది నిర్ధారణ అయ్యిందని, ఆయన ఆలోచనలు రాష్ట్రా నికి, దేశానికి ఎంతో ప్రయోజనకర మని సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గోపాల గౌడ కొనియాడా రు. ఆదివారం నాడు విజయవాడలో చంద్రబాబు ప్రజా జీవితంలోని ప్రధాన ఘట్టాలు, విషయాలకు సంబం ధించిన 'మహా స్వాప్నికుడు' అన్న పుస్తకాన్ని ఆయన విడుదలచేశారు. సీనియర్ పాత్రికేయుడు విక్రమ్ పూల ఈ పుస్తకాన్ని రచించారు.

అనంతరం కిక్కిరిసిన ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లా డుతూ.. జస్టిస్ గౌడ చంద్రబాబు సేవలను గురించి విపులంగా మాట్లాడారు. చంద్రబాబు ఒక గొప్ప మానా వతవాది అని, రాజ్యాంగం నిర్దేశించిన సామాజిక న్యాయం కోసం పాటుపడి దళితులు, పేదలకు ఎంతో మేలు చేశారని, పలు సమస్యలు ఎదుర్కొంటున్న రైతు లు, యువత, మహిళల కోసం ఆయన నిరంతరం తపన చెందారని జస్టిస్ గౌడ వ్యాఖ్యానించారు.

చంద్రబాబు కేవలం తన సొంత రాష్ట్రానికి పరిమిత మైన నాయకుడు కాదని, ఆయన ఆలోచనలు, దార్శని కత దేశానికి కూడా ఎంతో ఉపయోగపడ్డాయని చెబు తూ..గతంలో చంద్రబాబు కేంద్రంలో పోషించిన కీలక పాత్ర, తద్వారా జరిగిన ప్రయోజనాలను గురించి కూడా వివరించారు. కేంద్రంలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పాటు, దేవెగౌడ, ఐ.కె.గుజరాల్‌లను ప్రధాన మంత్రులుగా చేయటంలో చంద్రబాబు పాత్ర, ఎన్డీఏ ప్రభుత్వాలతో సహకరించి జాతీయ స్థాయిలో వివిధ రంగాల అభివృద్ధికి చంద్రబాబు చూపిన చొరవ ను జస్టిస్ గౌడ గుర్తుచేశారు.

### చంద్రబాబు మానవతావాది

వివిధ వర్గాల ప్రజల కోసం చంద్రబాబు చేపట్టిన చర్యల గురించి వివరిస్తూ దళితుల ఉన్నతి కోసం ఆయన ఎంతో తపన చెందారని జస్టిస్ గౌడ అన్నారు. గంటి మోహనచంద్ర బాలయోగిని లోక్‌సభ మొదటి దళిత స్పీకర్ గా నియమించటం దళితుల రాజకీయ సాధికారత, సామాజిక న్యాయం పట్ల చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. రైతాంగం కోసం ఎంతో కృషి చేసిన చంద్రబాబు రాయ లసీమ దాహార్తిని తీర్చటానికి ప్రత్యేక చొరవ చూపా రని, అదే రీతిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతున్న యువత ఉజ్వల భవితకోసం ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న ఐటీ విప్లవాన్ని పుణికి పుచ్చుకొని, బిల్ గేట్స్, బిల్ క్లింటన్ వంటి దిగ్గజాలను రాష్ట్రానికి రప్పించి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ఐటీ రం గంలో పరుగుబాటలో నిలపటం వలన రాష్ట్ర యువత ఎంతో ప్రయోజనం పొందారని జస్టిస్ గౌడ వివరించా రు. పక్క రాష్ట్రం అయిన ఒడిశాలో వరదలు వచ్చి బీభత్సాన్ని సృష్టించినప్పుడు ఏపీ ముఖ్య మంత్రిగా ఉన్న చంద్రబాబు ఆ రాష్ట్రానికి ఎంతో సహాయం చేసి గొప్ప మానవతావాదిగా పేరుగాంచా రని ఆయన అన్నారు.

### యువత డార్లింగ్ చంద్రబాబు

ఇటీవల చంద్రబాబును అరెస్ట్ చేసి దీర్ఘకాలం జైల్లో నిర్బంధించినప్పుడు రాష్ట్ర, దేశ, విదేశాల్లోని యువత స్పందించిన తీరు అపూర్వమని ఆయన పట్ల యువత కు ఉన్న అభిమానానికి అది సాక్ష్యాత్కారమని జస్టిస్ గౌడ అభిప్రాయపడ్డారు. పలు సంవత్సరాల పాటు యువత భవిష్యత్తుకు పటిష్టమైన బాటలువేసి, నైరాశ్యం లో ఉన్న వారిలో ఉత్సాహాన్ని చంద్రబాబు నింపినం దుకు యువత ఎల్లప్పుడూ ఆయనకు రుణపడి ఉంటా రని న్యాయమూర్తి అన్నారు. ఈ నేపథ్యంలోనే.. చంద్ర బాబు జైల్లో ఉన్నప్పుడు లక్షలాది యువత హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో సమావేశమై చంద్ర బాబుకు మద్దతుగా నిలిచారని ఆయన గుర్తుచేశారు.

### రాష్ట్రంలో మార్పుకు ప్రజలే సారథులు

రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు తనకు తెలుసునని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, మార్పు అవసరమని, త్వరలో జరగనున్న ఎన్నికల మహాభారత యుద్ధంలో ప్రజలే సారథులై అర్జునుడు చంద్రబాబును గెలిపించాలని, ఇది అందరి సమష్టి బాధ్యత అని జస్టిస్ గోపాల గౌడ నొక్కి ఒక్కాణించారు.

140 కోట్ల జనాభాతో కూడిన మన దేశంలో నిరు ద్యోగం, పేదరికం వంటి సమస్యలున్నాయని, దేశ పున ర్నిర్మాణం కోసం అందరూ సమష్టిగా పని చేయాలని ఇటువంటి సమస్యల పరిష్కారంలో చంద్రబాబు ఆలో చనలు, అనుభవం ఎంతగానో ఉపయోగపడుతాయని, అందుకనే రానున్న ఎన్నికల్లో చంద్రబాబు గెలుపు అవ సరమని తాను భావిస్తున్నానని జస్టిస్ గౌడ అన్నారు.

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిగా తాను చంద్ర బాబుపై పుస్తకం విడుదలకు అంగీకరించే ముందు లోతుగా ఆలోచించి నిర్వాహకుల ఆహ్వానాన్ని అంగీక రించానని జస్టిస్ గౌడ తెలిపారు. చంద్రబాబు ఆలోచ నలు, విధానాలు,వాటి వలన జరిగిన మేలు, రాజ్యాంగ లక్ష్యాల పట్ల ఆయనకున్న నిబద్ధత, వివిధవర్గాల ఉన్నతి కోసం ఆయన చేసిన కృషి వంటి పలు అంశాలను పరిగణనలోకి తీసుకొని అంగీకరించానని..చంద్రబాబు వ్యక్తిత్వాన్ని వెల్లడించే 'మహా స్వాప్నికుడు' అన్న పుస్త కాన్ని విడుదల చేయటం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ పుస్తకంలోని అంశాలని విస్తృతంగా ప్రజ ల్లోకి తీసుకెళ్లాలని జస్టిస్ గోపాల గౌడ సూచించారు.

మాజీ న్యాయమూర్తులకు సహజంగానే కొన్ని పరి మితులు ఉంటాయని.. అయితే ప్రజాజీవితం క్లిష్ట పరి స్థితుల్లో ఉన్నప్పుడు తన లాంటి వ్యక్తులు వాస్తవాలు మాట్లాడటం అవసరమని,సమస్యలకు పరిష్కార మార్గా న్ని చూపే విధంగా వ్యవహరించాలని జస్టిస్ గౌడ అభిప్రాయపడ్డారు.

సుమారు నలభై నిమిషాల పాటు పూర్తిగా తెలుగు లో సాగిన జస్టిస్ గౌడ ప్రసంగాన్ని భారీగా హాజరైన సభికులు చప్పట్లు,ఈలలతో పలుసార్లు స్వాగతించారు.

### స్వతంత్ర్య పోరాట స్ఫూర్తితో మార్పు కోసం పోరాడాలి

రాష్ట్రంలో నాడు చంద్రబాబు సుపరిపాలనలో నెల కొన్న పరిస్థితిని, నేటి జగన్ దుష్పరిపాలనలో పరిస్థితిని బేరీజు వేసుకొని మార్పు కోసం స్వతంత్ర్య పోరాట స్ఫూర్తితో ప్రజలంతా పోరాటం చేయాలని ఈ సభలో ప్రసంగించిన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్దన్ అన్నారు. చంద్రబాబు ప్రజానీకం కోసం కల లుగనే ధైర్యంగల నాయకుడే కాక వాటిని సాధించగల సమర్థుడు కూడా అని ఆయన అన్నారు. ప్రపంచ చరిత్రలో పారిశ్రామిక విప్లవం లాంటి పలు విప్లవాత్మక మార్పులొచ్చినప్పుడు వాటిని అందుపుచ్చుకొని ముందు కుసాగిన దేశాలు అభివృద్ధిబాటలో నడిచాయని, ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చిన మొదట్లో చంద్రబాబు ఎంతో చొరవ తీసుకొని ఐటీ రంగానికి బలమైన పునాదులు వేసి తెలుగుయువతకు ఎంతో మేలు చేశారని ఆయన అన్నారు.

మహిళా సాధికారత, సాగునీటి రంగం, విద్యుత్ రంగం, విద్యారంగం వంటి పలు కీలకరంగాల్లో ఎంతో ముందుచూపుతో చంద్రబాబు ప్రవేశపెట్టిన విధానాలు, మార్పులు, వాటి ప్రయోజనాలను జనార్దన్ వివరించా రు. జగన్ పాలనలో గత ఐదేళ్లుగా జరుగుతున్న దోపిడీ బ్రిటీష్ వారు చేసిన లూటీ కంటే ఘోరంగా ఉందని, ప్రజలు చైతన్య వంతులై తిరిగి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

### అబద్ధాలు, అభూతకల్పనలను అడ్డుకోవటానికే ఈ పుస్తకం

దీర్ఘకాలంగా ప్రజా సేవలో నిమగ్నమై ఉన్న తేదేపా అధినేత చంద్రబాబుకు వ్యతిరేకంగా రాజకీయ వ్యతిరేకులు పలు అబద్ధాలు, అభూతకల్పనలను ప్రచారంలోకి తెచ్చారని, వీటికి సంబంధించిన వాస్తవాలను వెల్లడించటానికి 'మహా స్వాప్నికుడు' పుస్తకాన్ని రాశానని రచయిత, సీనియర్ జర్నలిస్ట్ విక్రమ్ పూల వెల్లడించారు. చంద్రబాబు విశ్వనరుడని, ఆయనకు వ్యతిరేకంగా జరుగుతున్న దుష్ప్రచారాన్ని చూసి, వాస్తవాలు తెలిసిన వ్యక్తిగా ఈ ప్రయత్నం చేశానని ఆయన అన్నారు.

ఈ పుస్తక విడుదల సమావేశంలో మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి మాట్లాడుతూ వివిధ వర్గాల ప్రజలు చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రిగా రావాలని ఎందుకు కోరుకుంటున్నారో వివరించారు. మరో మాజీ మంత్రి నెట్టెం రఘురాం మాట్లాడుతూ తేదేపా ప్రధాన కార్యదర్శి అయినప్పటి నుంచి పార్టీ వ్యవస్థాగత నిర్మాణం కోసం చంద్రబాబు చేసిన కృషి, ఆయన దర్శనికతలను వివరుంచారు. అమరావతి దళిత జేఏసీ నాయకుడు పోతిన బాలకోటయ్య ప్రసంగిస్తూ చంద్రబాబు ఒక మహాసముద్రం, మేరు పర్వతంలాటి వాడని.. రాబోయే ఎన్నికల కోసం కాకుండా రానున్న తరాల కోసం పనిచేసే నాయకుడని, ఆయన తిరిగి తప్పకుండా ముఖ్యమంత్రి అవుతారని అన్నారు.

శాశనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు ప్రదర్శించిన చంద్రబాబు, స్వర్గీయ ఎన్టీఆర్ రూపొందించిన తెలుగు దేశం జెండా నిత్య నూతన శక్తితో రెపరెపలాడటానికి ప్రధాన కారణమని, ఎవరైన జైలుకెళితే ఆ వ్యక్తి చేసిన తప్పులు చర్చకు వస్తాయని, చంద్రబాబు జైలుకు వెళ్లిన ప్పుడు ఆయన గొప్ప ఆలోచనలు, చేసిన మంచి పనుల గురించి ప్రజలు సుదీర్ఘంగా చర్చించుకున్నారని వివరిం చారు. టీడీపీ నేత సయ్యద్ రఫీ.. ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా విజన్ రూపొందిం చి ప్రజాశ్రేయస్సు కోసం విధానాలు రూపొందించే దార్శనికుడు చంద్రబాబు అని, ఆయనను జైల్లో నిర్బంధించినప్పుడు ఎనభై దేశాల్లో ప్రజలు స్పందించారని, త్వరలో చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి అవుతారని స్పష్టం చేశారు.











# అధికారంలోకి వచ్చాక ఏటా డీఎస్సీ

- వంచనకు మరోపేరు జగన్
- కష్టకాలంలో అండగా పవనన్న
- యువగళం స్ఫూర్తితోనే శంఖారావం
- ఇచ్ఛాపురం సభలో లోకేష్



ఇచ్ఛాపురం: జగన్‌రెడ్డి విధ్వంసపాలనకు చరమగీతం పాడేందుకు పవనన్న కలసిరావడం అభినందనీయమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. అధికారంలోకి వచ్చాన ప్రతిఏటా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి ఉపాధ్యాయ ఖాళీలన్నీ భర్తీ చేస్తామన్నారు. కార్యకర్తల జయజయధ్వానాల నడుమ ఇచ్ఛాపురంలో శంఖారావానికి యువనేత నారా లోకేష్ ఆదివారం శ్రీకారం చుట్టారు. యువగళం స్ఫూర్తితోనే శంఖారావం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నానన్నారు. జై చంద్రబాబు, జై లోకేష్ నినాదాలతో సభా ప్రాంగణం మారుమోగింది. శంఖారావం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉత్తరాంధ్ర నలుమూలలనుంచి ముఖ్య నేతలు తరలివచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాట నృత్యాలు, సాంప్రదాయ డ్యాన్సులతో ఇచ్ఛాపురం రాజావారి గ్రౌండ్స్‌లో ఏర్పాటుచేసిన సభా ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. శంఖారావం సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. యువనేత లోకేష్‌ను చూసేందుకు పెద్దఎత్తున తరలివచ్చిన మహిళలు, యువకులు, అభిమానులు. భారీగా తరలివచ్చిన కార్యకర్తలతో ఇచ్ఛాపురంలో కోలాహలం నెలకొంది. కార్యకర్తల నినాదాల హోరు నడుమ యువనేత లోకేష్ ప్రసంగాన్ని ప్రారంభిస్తూ శంఖారావంలో పాల్గొనేందుకు తరలివచ్చిన పసుపుసైనికులకు వందనాలు, కార్యక్రమానికి విచ్చేసిన ప్రతిఒక్కరికి, నా ధన్యవాదాలు తెలిపారు. ఇచ్ఛాపురం నుంచి శంఖారావం ప్రారంభించటం ఎంతోగర్వంగా ఉందన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేస్తే పరామర్శకు వస్తున్న పవన్ కల్యాణ్‌ను రాష్ట్రానికి రాకుండా అడ్డుకున్నారు. కష్టకాలంలో నాకు అండగా నిలబడిన వ్యక్తి పవన్‌కల్యాణ్. జగన్‌రెడ్డి విధ్వంసపాలనకు చరమగీతం పాడేందుకు పవనన్న కలసిరావడం అభినందనీయం. టీడీపీ-జనసేన మధ్య చిచ్చుపెట్టేందుకు వైకాపా పేటీఎం బ్యాచ్ ప్రయత్నిస్తారు, ఇరు పార్టీల కేడర్ అప్రమత్తంగా ఉండి వారి కుట్రలను తిప్పికొట్టాలని లోకేష్ పిలుపు ఇచ్చారు.

### ఉత్తరాంధ్రకు పట్టిన శని జగన్

నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ అంటూ జగన్ రెడ్డి కొత్త నాటకం మొదలుపెట్టారు. 4 నెలల 10 నెలలు ఏం చేశారు? మోసానికి, వంచనకు, దగాకు ప్యాంట్ వేస్తే అది జగన్‌రెడ్డి. 23 వేల డీఎస్సీ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి మోసంచేశారు. నేడు ఉపాధ్యాయ ఖాళీలను తగ్గించారు. యువతలో నిరసన గళం మొదలు కావడంతో కుప్పిగంతులు వేస్తున్నారు. వచ్చే టీడీపీ పాలనలో ప్రతి ఏడాది డీఎస్సీ ప్రకటించి ఖాళీలు భర్తీ చేస్తాం. జగన్ రెడ్డి ఏపీకి పట్టిన క్యాన్సర్ గడ్డ, సైకో సీఎంను పెట్టెలో పెట్టి తాళం వేద్దాం. రెడ్ బుక్ పేరు వింటే వైసీపీ సైకోలంతా భయపడుతున్నారు. ఉత్తరాంధ్ర నాకు అమ్మ లాంటింది. ఉత్తరాంధ్రకు పట్టిన శని జగన్‌రెడ్డి. మూడు రాజధానులు అని విశాఖలో ఒక్క ఇటుకైనా వేశాడా? విశాఖలో ప్రజాధనం లూటీ చేసి రూ.500కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడు తప్పితే ఏం చేయలేదు. విశాఖ రైల్వే జోన్ కు కనీసం భూమి కూడా ఇవ్వలేదు. మూతపడిన చక్కెర కర్మాగారాలను తెరిపిస్తామని చెప్పి మాటతప్పారు. విశాఖ ఉక్కు భూములనుకాజేసేందుకు కుట్రపన్నారు. పెండింగ్ ప్రాజెక్టులుపూర్తిచేస్తామని చెప్పి రైతులను వంచించారు. ఉత్తరాంధ్ర అంటేనే తెలుగుదేశం పార్టీ కంచుకోట.పౌరుషాలకు, పోరాటాలకు పురిటిగడ్డ శ్రీకాకుళం జిల్లా. జగన్‌రెడ్డి ఉత్తరాంధ్రను గంజాయి కేంద్రంగా మార్చారని లోకేష్ దుయ్యబట్టారు.

### ఇచ్ఛాపురం టీడీపీ అడ్డా

ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ. వంశధార, నాగావళి అనుసంధానానికి కృషిచేశాం. ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు ఎన్టీఆర్ సుజల ద్వారా మినరల్‌వాటర్ ప్లాంట్లు ఏర్పాటుచేశాం. ఉద్దానంలో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటుచేశాం. హుద్‌హుద్, తిత్లీ తుఫాన్ల సమయంలో చంద్రబాబు వేగంగా స్పందించారు. మండలానికి ఓ మంత్రిని బాధ్యుడిగా నియమించి ప్రజలను ఆదుకున్న వ్యక్తి చంద్రబాబు. ఇచ్ఛాపురం అంటే తెలుగుదేశం పార్టీ అడ్డా. ఒక్కసారి మాత్రమే ఇక్కడ టీడీపీ ఓడిపోయింది. టీడీపీ పాలనలో రూ.1500 కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశాం. గత ఐదేళ్లలో జగన్‌రెడ్డి ఇచ్ఛాపురం నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదు. కోకోనట్ పార్క్ ఏర్పాటు చేస్తానని మోసం చేశారు. మహేంద్ర తనయ, బహుద నది ఆధునీకరణ పనులు చేపట్టలేదు. టీడీపీ అధికారంలోకి వస్తే పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తాం. జీడిపిక్క రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం, పరిశ్రమలను కూడా ఆదుకుంటాం. కొబ్బరి రైతులు, మత్స్యకారులను ఆదుకుంటాం. రెండు నెలలు ఓపికపడితే జగన్ ఆపేసిన సంక్షేమ కార్యక్రమాలన్నీ పునఃప్రారంభిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

### ప్రతి గడప తొక్కాలి

టీడీపీకి కార్యకర్తలే బలం. ఎంతోమంది నాయకులను మంత్రులు, ఉపముఖ్యమంత్రులను చేసిన పార్టీ మనది. అన్న ఎన్టీఆర్ ఆవిష్కరించిన పసుపు జెండాను చూస్తే అందరికీ ఉత్సాహం వస్తుంది. ప్రజలకు అన్న ఎన్టీఆర్ దేవుడు, చంద్రబాబురాముడు, వైకాపా నాయకులకు ఈ లోకేష్ మూర్ఖుడు. అధికారంలోకి వచ్చాక వైసీపీ సైకోలకు వడ్డీతో సహా చెల్లిస్తాం. పార్టీ పటిష్ఠత కోసం పనిచేసిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తాం. శంఖారావం ద్వారా మళ్లీ మనం ప్రతిగడప తొక్కాలి. బాబు సూపర్ సిక్స్ కార్యక్రమాలను ప్రతిఇంటికీ తీసుకెళ్లాలి. కార్యక్రమాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లిన వెళ్లిన వారికి పనితీరు ఆధారంగా పదవులు ఇస్తాం. క్లస్టర్, యూనిట్, బూత్ బాధ్యులకు కిట్లు ఇస్తున్నాం. ఇందులో ఉన్న క్యాలెండర్‌లో మేనిఫెస్టో అంశాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత మీపై ఉందని లోకేష్ అన్నారు.

# జీడిరైతులను ఆదుకుంటాం

- మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట
- అడ్డంగా దోచేస్తున్న మంత్రి అప్పలరాజు
- పలాస శంఖారావం సభలో లోకేష్

పలాస: అధికారంలోకి రాగానే జీడిపిక్కలకు మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకుంటామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. ఉత్తరాంధ్రను జగన్‌రెడ్డి నిలువునా ముంచేశారన్నారు. శ్రీకాకుళం జిల్లా పలాసలో ఆదివారం జరిగిన శంఖారావం సభలో లోకేష్ మాట్లాడుతూ విశాఖకు ఒక్క కంపెనీ కూడా తీసుకురాలేదన్నారు. టీడీపీ హయాంలో ఎన్నో పరిశ్రమలకు భూములు కేటాయించాం. జగన్ మాత్రం విశాఖలో రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నారు. రైల్వే జోన్ కు భూమి కేటాయించలేదు. జగన్ రెడ్డి మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారు. మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని చెప్పి మాటతప్పారు. పలాస నియోజకవర్గాన్ని రూ.1400 కోట్లతో అభివృద్ధి చేశాం. పలాసలో కొండలను మింగే అనకొండ అప్పలరాజు మంత్రి అడ్డంగా దోచేస్తున్నారు. అప్పలరాజు ఒక్క పని కూడా చేయలేదు. ఒక్క రోడ్డు వేయలేదు, ఫ్లైఓవర్ పూర్తిచేయలేదు. అహంకారానికి మానవ రూపం అప్పలరాజు. రైల్ నిలయం పక్కన ఉన్న ఫ్లై ఓవర్ పనులు టీడీపీ హయాంలో ప్రారంభించాం. ఇప్పుడు నిలిపివేశారు. అప్పలరాజు పేరుకే డాక్టర్. వాస్తవంలో ఆయన మంచి యాక్టర్. ఆయన కొండల రాజు. కొండలు కొండలే తవ్వేస్తున్నారు. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే. మంత్రికి ఒక్కటే చెబుతున్నా. రెండు నెలలు ఓపిక పట్టు బ్రదర్. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే. మొత్తం ఎంక్వైరీ వేసి వడ్డీతో సహా కక్కిస్తాం. సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలనే మంత్రి వేధిస్తున్నాడు కొండలరాజు. కేపీ రోడ్డు పనులు పూర్తికాలేదు కానీ.. ఆయన కట్టుకున్న ప్రగతి భవన్ పనులు మటుకు యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తారు. పేదవాడు పేదవాడు అంటాడు. రూ.12కోట్ల విలువైన లాడ్జి ఎలా కొన్నాడో ప్రజలకు చెప్పాలని ఈ సభా ముఖంగా అడుగుతున్నా. బర్రెల కొనుగోళ్లలో కూడా కుంభకోణం చేయవచ్చని మంత్రి నిరూపించాడు. బర్రెల కొనుగోళ్లలో రూ.2వేల కోట్లు ప్రజాధనాన్ని లూటీ చేశారు. నువ్వలరేవు గ్రామంలో నగేష్ అనే మత్స్యకారుడు అక్కడ కాలేజీలో ఎలా చనిపోయారో తెలియదు. మంత్రి లాలూచీపడి కనీసం ఆ కుటుంబానికి ఇప్పటివరకు కూడా న్యాయం చేయలేదు. పలాస నియోజకవర్గంలో ఐదుగురు మహిళలు ఎలా చనిపోయారో తెలియదు. ఎక్కడ చనిపోయారో తెలియదు. శవాలు దొరికాయి. వారి కుటుంబాలకు న్యాయం చేయలేదు. టీడీపీ- జనసేన ప్రభుత్వం వచ్చాక మొదటి వందరోజుల్లో ఆయా కుటుంబాలకు న్యాయం చేసే బాధ్యత వ్యక్తిగతంగా నేను తీసుకుంటా. హెల్త్ వర్కర్ పోస్ట్ ఉన్నా, అంగన్‌వాడీ పోస్టు ఉన్నా కూడా అమ్ముకునే వ్యక్తి అప్పలరాజు. చివరికి పోస్టులు కూడా అమ్ముకునే పరిస్థితికి వచ్చాడు.

### జీడిపిక్కలకు మద్దతు ధర

టీడీపీ హయాంలో 14వేలు ఉన్న జీడి పిక్క. నేడు 7వేలకు పడిపోయింది. టీడీపీ అధికారంలోకి వస్తే జీడిపిక్క రైతులను ఆదుకుంటాం, మద్దతు ధర కల్పిస్తాం జీడిపక్క పరిశ్రమలను కూడా ఆదుకుంటాం.



ఆఫ్ షోర్ ప్రాజెక్టును మొదటి మూడేళ్లలో పూర్తిచేస్తాం. కొబ్బరి, జీడిపప్పు రీసెర్చ్ ఫెసిలిటీ కూడా ఏర్పాటుచేస్తాం. పలాసలో డిఫెన్స్ ఆర్మీ కోచింగ్ సెంటర్ ను టీడీపీ ఏర్పాటుచేస్తుందని లోకేష్ హామీ ఇచ్చారు.

### పరిశ్రమలు తెస్తాం

ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా సిక్కోలు వాసులు కనిపిస్తారు. మన ప్రాంతానికే పరిశ్రమలు వస్తే మన ప్రాంతం మారిపోతుంది. మత్స్యకారులు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వలలు, బోట్లు, ఐస్ బాక్స్ లు కూడా సబ్సిడీపై ఇవ్వడం లేదు. టీడీపీ అధికారంలోకి వస్తే మత్స్యకారులను గతంలో కంటే రెట్టింపుగా ఆదుకుంటాం. టీడీపీ నిర్మించిన టిడ్కో ఇళ్లను కూడా పూర్తిచేయలేక జగన్ చేతులెత్తేశారు. టీడీపీ వచ్చిన వంద రోజుల్లోనే టిడ్కో ఇళ్లను పూర్తిచేసి లబ్ధిదారులకు అందిస్తాం.

### రెండునెలలు కష్టపడండి

శంఖారావం కార్యక్రమం ద్వారా మనం ప్రతి గడపకు వెళ్లాలి. నాలుగు సంవత్సరాల పది నెలలు ఒక ఎత్తు. రెండు నెలలు ఒక ఎత్తు. సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని ప్రతి గడపకు తీసుకెళ్లే బాధ్యత మనపై ఉంది. రాబోయే రెండునెలలు కష్టపడండి... రాబోయే అయిదేళ్లలో కార్యకర్తల బాధ్యత తాన చూసుకుంటానని లోకేష్ హామీ ఇచ్చారు.

# దమ్మున్న నాయకుడు లోకేష్

- టీడీపీకి భావి రథసారథి
- పులివెందులలోనూ పసుపు జెండా ఎగరేస్తాం
- ఎన్టీఆర్ గెలిచిన టెక్కలి ఎమ్మెల్యే కావటం నా అదృష్టం
- వేధింపులకు ఇంతకింతా తిరిగి చెల్లిస్తాం
- టెక్కలి శంఖారావం సభలో అచ్చెన్నాయుడు ఉద్ఘాటన

టెక్కలి: తెలుగుదేశం పార్టీకి భవిష్యత్‌లో చాలా సంవత్సరాలు నాయకత్వం వహించగల దమ్మున్న నేత నారా లోకేష్ అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో ఆదివారం సాయంత్రం జరిగిన టీడీపీ యువనేత లోకేష్ శంఖారావం సభలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఒక్క ఫోన్‌కాల్‌తో వేలమంది కార్యకర్తలు శంఖారావంలో పాల్గొనేందుకు తరలివచ్చారన్నారు. నా చివరి శ్వాస వరకు టెక్కలి ప్రజలకు, ప్రజాసేవకే అంకితమవుతానన్నారు. అన్న ఎన్టీఆర్ ప్రాతినిధ్యం వహించిన టెక్కలి నియోజకవర్గానికి తాను ఎమ్మెల్యే కావడం, రాష్ట్రపార్టీ అధ్యక్షుడ్ని కావడం తన అదృష్టమని అచ్చెన్నాయుడు అన్నారు.

### దొంగకు ఓటేసి తప్పు చేశారు

మీ అందరి సహకారంతో 5సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యా. అధికారమంటే ప్రజలకు సేవచేయడం, కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవడం అని భావించాను. చీమకు కూడా హానితల పెట్టకుండా సేవలందించాను. ఎంతోమంది ముఖ్యమంత్రులను, మంత్రులను చూశాను, 2019లో ఏపీ ప్రజలు దగాపడ్డారు. ఒక్క అవకాశం పేరుతో ఒక దుర్మార్గుడిని రాష్ట్రప్రజలు ముఖ్యమంత్రిని చేశారు, ఇది ముమ్మాటికీ ప్రజలు చేసిన తప్పిదమే. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని లక్ష కోట్లు దోచి, 16 నెలలు జైలులో ఉన్న దొంగకు ఓటేయడం ప్రజలు చేసిన తప్పే. మన పార్టీలేకుండా చేయాలని తప్పుడు కేసులుపెట్టి అక్రమ అరెస్టులు చేశారు. జైలులో పెడితేపారిపోతామనుకున్నారు. తెలుగుదేశం గాలికి పుట్టలేదు, పేదవాడి ఆకలి కేకలనుంచి పుట్టిన పార్టీ టీడీపీ అని అచ్చెన్నాయుడు అన్నారు.

### పేదవాడినంటూ జగన్ కొత్త రాగం

ఈ రోజు చెబుతున్నా... రాష్ట్రంలో 175స్థానాలను రాబోయే ఎన్నికల్లో టీడీపీ గెలుస్తుంది. జగన్మోహన్ రెడ్డీ... పులివెందులలో కూడా టీడీపీ జెండా ఎగురవేస్తాం... కాచుకో. అయిదేళ్లు రాష్ట్రానికి అన్యాయం చేసిన వాడికి ఏవిధంగా ప్రజలు ఓట్లు వేస్తారు? రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన సీఎం జగన్. బటన్ నొక్కి 2.5 లక్షల కోట్ల రూపాయలు పేదలకు ఇచ్చానంటున్న జగన్... అప్పు తెచ్చిన 12లక్షల కోట్లు ఏంచేశాడు?



రాబోయే ఎన్నికల్లో ఓడిపోతాననే భయంతో తాను పేదవాడినంటూ కొత్తరాగం అందుకున్నాడు. సాక్షి పేపర్, టీవీ, బెంగళూరు, హైదరాబాద్, తాడేపల్లి ప్యాలెస్ లు ఎవరివి? 500 కోట్లతో రుషికొండలో ప్యాలెస్ కట్టించుకున్న జగన్ పేదవాడా అని చ్చెన్నాయుడు ప్రశ్నించారు.

### 50 వేల మెజారిటీ రావాలి

రాజధాని అంటే ఉత్తరాంధ్ర ప్రజలు మరోమారు మోసపోయి ఓట్లు వేస్తారనుకున్నాడు జగన్. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్తరాంధ్ర ప్రజలు జగన్ కు కర్రు కాల్చి వాతపెట్టారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఉత్తరాంధ్రలోని మొత్తం 34స్థానాలు సహా, టీడీపీ-జనసేన కలిసి రాష్ట్రంలో 160 స్థానాలు గెలుస్తాయి. 2014-19మధ్య కాలం టెక్కలి నియోజకవర్గానికి స్వర్ణ యుగం. ఎవరూ చేయనంత సంక్షేమం చేశాను. అర్థ రాత్రి ఒంటిగంటకు ఫోన్‌చేసినా ప్రజల కష్టాలు విన్నాను. ఈ 60 రోజులు టెక్కలి కార్యకర్తలు కష్టపడా లి. 50వేల మెజారిటీతో టీడీపీని గెలిపించాలని అచ్చెన్నాయుడు పిలుపు ఇచ్చారు.

### ఇంతకింతా తిరిగిస్తాం

రాబోయే ప్రభుత్వంలో లోకేష్ కీలకపాత్ర వహిస్తారు, ఆయన సహకారంతో టెక్కలి నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రంగా మారుస్తా. టెక్కలిలో ఇంకా రెండు పనులు చేయాల్సి ఉంది. ప్రతిఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలి. జిల్లాకు వంశధార జీవనాడి. వంశధార ప్రాజెక్ట్ పనులు టీడీపీ హయాంలో 72 శాతం పూర్తిచేశాం. వైసీపీ వచ్చాక తట్టమట్టి తీయలేదు, వంశధార కాల్వలన్నీ పూడిపోయాయి. అయిదేళ్లుగా ప్రతిరైతు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హిరమండలం నుంచి వజ్రపుకొత్తూరు, మర్రిపాలెం వరకు కాల్వలు తవ్వించాల్సిఉంది. వెయి కోట్లు ఖర్చయినా అయినా ఈ పనులు పూర్తిచేయాలి. మన ప్రభుత్వం వచ్చాక కాల్వల లైనింగ్ చేసి నీరు అందిస్తాం. టీడీపీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారి పేర్లు రాసుకున్నాం. లోకేష్ కూడా ఎర్రబుక్ లో రాశారు, ఆరుమాసాల్లో చక్రవడ్డీతో సెటిల్ చేస్తామని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# నిబద్ధత కలిగిన నాయకుడు లోకేష్

## అచ్చెన్నాయుడుకి హోంమంత్రి ఇవ్వాలి

*- టెక్కలి శంఖారావం సభలో రామ్మోహన్‌నాయుడు*

టెక్కలి: టీడీపీ యువనేత నారా లోకేష్ నిబద్ధత కలిగిన నాయకుడని శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. టెక్కలిలో ఆదివారం జరిగిన లోకేష్ శంఖారావం సభలో రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ కింజరాపు కుటుంబం తరపున చంద్రబాబుకు, లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. టెక్కలిలో 50వేల మెజార్టీ తగ్గకుండా అచ్చెన్నాయుడిని గెలిపించాలి. అచ్చెన్నాయుడిని లక్ష్యంగా చేసుకుని కొన్ని వైసీపీ వాళ్లు కుట్రలు పన్నారు. ఆయన ముందు రాజకీయం చేయడం అంటే హనుమంతుడి ముందు కుప్పిగంతులు వేయడమే. వచ్చేది టీడీపీ-జనసేన ప్రభుత్వమే. మనం ఢిల్లీలో చక్రం తిప్పుతాం. ఎక్కడ పడ్డారో అక్కడే లేచి నిలబడ్డ వ్యక్తి నారా లోకేష్. మంగళగిరిలో విజయకేతనం ఎగురవేస్తారు. కష్టకాలంలో పార్టీని భుజస్కంధాలపై వేసుకుని నడిపించారు. ఆయన కష్టం, నిబద్ధత వల్లే ఇది సాధ్యమైంది. మన ప్రాంతం తరపున లోకేష్ కు సంపూర్ణ మద్దతు ఉంటుంది. అతి చిన్న వయసులో లోకేష్ 3,132 కి.మీ పాదయాత్ర చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో బాహుబలి ఎవరైనా ఉన్నారంటే టెక్కలి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు. ప్రజల ఊపు చూస్తుంటే రాబోయే ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంలో మరో జెండా ఎగిరే



అవకాశమే లేదు. ఈ సభకు హాజరైన ప్రజానీకాన్ని చూస్తుంటే టెక్కలి, శ్రీకాకుళంలో టీడీపీ విజయం ఖాయమనే ధీమా వస్తోంది. కింజరాపు కుటుంబాన్ని శ్రీకాకుళం జిల్లా ప్రజలు కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. కోట్లు ఖర్చుపెట్టినా రాని అభిమానం కింజరాపు కుటుంబంపై ప్రజలు చూపిస్తున్నారు. 1982లో ఎర్రన్నాయుడు టీడీపీ కండువా కప్పుకుని ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. ఎర్రన్నాయుడు ఆఖరి శ్వాస వరకు ఆ కండువా ఉంది. ఎర్రన్నాయుడు అంటే ఏమిటో దేశానికి తెలియజేశారు. దీనికి కారణం అన్న పెట్టిన తెలుగుదేశం పార్టీనే. ఆయన మనల్ని విడిచి వెళ్లిన తర్వాత దబ్బులు, కుర్చీలతో సంబంధం లేదు, ఎర్రన్నాయుడుపై చూపిన ప్రేమాభిమానాలు మాపై చూపితే చాలు. టెక్కలి నియోజకవర్గానికి స్వర్ణయుగం తీసుకువచ్చే వ్యక్తి అచ్చెన్నాయుడు. అచ్చెన్నాయుడు నేతృత్వంలో టెక్కలిలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. కుప్పంతో పోటీపడి టెక్కలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారు. ఐదేళ్లలో రూ.2వేల కోట్లు టెక్కలి నియోజకవర్గ అభివృద్ధికి ఖర్చుపెట్టారు. ఈసారి టీడీపీ ప్రభుత్వంలో మళ్లీ మంత్రి అయితే టెక్కలికి ఇక తిరుగు ఉండదు. అచ్చెన్నాయుడుకు హోంమంత్రి పదవి ఇస్తే.. వంద రెడ్ బుక్ లు ఉన్నా సరే.. అన్నింటికీ న్యాయం చేసే సత్తా అచ్చెన్నాయుడుకు ఉంది. అచ్చెన్నాయుడును రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిని చేస్తే అహర్నిశం చంద్రబాబు గెలుపుకోసం నిరంతరం కృషిచేశారు. అలాంటి వ్యక్తి రేపు అధికారంలోకి వస్తే అందరికీ మంచి జరుగుతుంది. అబ్బాయిగా నేను చెప్పడం కాదు.. కార్యకర్తగా అచ్చెన్నాయుడుకు హోంమంత్రి ఇవ్వాలి. వలస జిల్లా అనే పేరు శ్రీకాకుళం జిల్లాకు పోవాలి. శ్రీకాకుళం తలరాత మార్చే శక్తి చంద్రబాబుకు ఉంది. శ్రీకాకుళం వలసల జిల్లా కాదు.. ఇక్కడకే అందరూ వలస వచ్చేలా చేయాలి. తెలుగుదేశం పార్టీ ఉన్నంత కాలం కింజరాపు కుటుంబం ఉంటుంది. మాది ఎప్పుడూ పసుపు జెండా పార్టీనే అని రామ్మోహన్‌నాయుడు స్పష్టం చేశారు.

# వైసీపీని తరిమేయాలి

**టెక్కలి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కిరణ్ కుమార్**

టెక్కలి: వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కు ప్రతి ఒక్కరు కలిసిరావాలని టెక్కలి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కిరణ్‌కుమార్ పిలుపు ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో ఆదివారం జరిగిన టీడీపీ యువనేత నారా లోకేష్ శంఖారావం సభలో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ పవన్ కల్యాణ్‌ను రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకున్న వ్యక్తి జగన్‌రెడ్డి అన్నారు. జగన్‌పాలనలో రాష్ట్రంలో ఏవర్గం కూడా సంతోషంగా లేదు.

ఏటా జనవరిలో జాబ్ కేలండర్ విడుదల చేస్తామని చెప్పి మోసం చేశారు. ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని గత ఎన్నికల ముందు చెప్పిన జగన్, ఇప్పుడు ఎన్నికల ముందు దగా డీఎస్సీతో మభ్యపెడుతున్నారు. జనసేన-టీడీపీ ప్రభుత్వంలో ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమం ఆగిపోదు. టెక్కలి నియోజకవర్గంలో అర్హులందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందిస్తామని కిరణ్‌కుమార్ స్పష్టం చేశారు.

## 12-2-2024 శంఖారావం కార్యక్రమ వివరాలు

**ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా**

**నరసన్నపేట అసెంబ్లీ నియోజకవర్గం**

*ఉదయం*

10.15-శ్రీకాకుళం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు కూన రవికుమార్ ప్రసంగం.
10.20-శ్రీకాకుళంపార్లమెంట్ జనసేన అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ ప్రసంగం.
10.25 - మన టీడీపీ యాప్‌లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేష్ అభినందన.
10.30-శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రసంగం.
10.32- నరసన్నపేట నియోజకవర్గ జనసేన ఇంఛార్జ్ ప్రసంగం.
10.34-నరసన్నపేట టీడీపీ ఇంఛార్జ్ బొగ్గు రమణమూర్తి ప్రసంగం.
10.36- నరసన్నపేట శంఖారావం సభలో యువనేత లోకేష్ ప్రసంగం.
10.56- పార్టీ కేడర్‌తో లోకేష్ ముఖాముఖి.
11.26- పార్టీ కేడర్‌కు లోకేష్ చేతులమీదుగా బాబు సూపర్ - 6 కిట్ల అందజేత.
11.28- పార్టీ కేడర్‌తో ప్రతిజ్ఞ చేయించనున్న లోకేష్.
11.29 - పార్టీకేడర్‌తో యువనేత లోకేష్ గ్రూప్ సెల్ఫీ.
12.12 - యువనేత నారా లోకేష్ శ్రీకాకుళం చేరిక.
12.30 - శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద భోజన విరామం.

*శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం*

*మధ్యాహ్నం*

2.15 - శ్రీకాకుళం పార్లమెంట్ అధ్యక్షులు కూన రవికుమార్ ప్రసంగం.
2.20 -శ్రీకాకుళం పార్లమెంట్ జనసేన అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ ప్రసంగం.
2.25 - మన టిడిపి యాప్ లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేష్ అభినందన.
2.30- శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రసంగం.
2.32- శ్రీకాకుళం నియోజకవర్గ జనసేన ఇంఛార్జ్ కోరాడ సర్వేశ్వరావు ప్రసంగం.
2.34- శ్రీకాకుళం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ గుండా లక్ష్మీదేవి ప్రసంగం.
2.36- శ్రీకాకుళం శంఖారావం సభలో యువనేత లోకేష్ ప్రసంగం.
2.56- పార్టీ కేడర్ తో యువనేత లోకేష్ ముఖాముఖి.
3.26- పార్టీ కేడర్ కు లోకేష్ చేతులమీదుగా సూపర్ - 6 కిట్ల అందజేత.
3.28-పార్టీ కేడర్ తో ప్రతిజ్ఞ చేయించనున్న లోకేష్.
3.29 -పార్టీకేడర్ తో యువనేత లోకేష్ సెల్ఫీ.
4.12 - యువనేత ఆముదాలవలస అసెంబ్లీ నియోజకవర్గానికి చేరిక.

*ఆముదాలవలస నియోజకవర్గం*

*సాయంత్రం*

4.45 - టీడీపీ శ్రీకాకుళం నియోజకవర్గ అధ్యక్షుడు కూన రవికుమార్ ప్రసంగం.
4.50 -జనసేన పార్టీ పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడి పిసిని చంద్రమోహన్ ప్రసంగం.
4.55 - బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, మన టీడీపీయాప్ లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేష్ అభినందన.
5.00 - ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రసంగం.
5.02 - జనసేన నియోజకవర్గ ఇన్ చార్జి పి.రామ్మోహన్ ప్రసంగం.
5.04 -ఆముదాలవలస నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి కూన రవికుమార్ ప్రసంగం.
5.06 - ఆముదాల వలస శంఖారావంలో యువనేత నారా లోకేష్ ప్రసంగం.
5.26 - పార్టీ కార్యకర్తలతో యువనేత లోకేష్ ముఖాముఖి.
5.56 - పార్టీ కేడర్ కు బాబు సూపర్ సిక్స్ కిట్ల అందజేత.
5.58 - టీడీపీ కార్యకర్తలచే యువనేత లోకేష్ ప్రతిజ్ఞ.
5.59 -పార్టీ కేడర్ తో యువనేత లోకేష్ గ్రూప్ సెల్ఫీ.
6.00 - రోడ్డుమార్గం ద్వారా పాతపట్నం ప్రయాణం.
7.20 - పాతపట్నం చేరుకుని, అక్కడ బస చేస్తారు.

చైతన్యరథం

# పలాస పరువు తీస్తున్న మంత్రి సీదిరి

**శంఖారావం సభలో ఎంపీ రామ్మోహన్‌నాయుడు ధ్వజం**

పలాస: చాలా రోజుల తర్వాత పలాస ప్రజల పౌరుషం చూస్తున్నామని శ్రీకాకుళం టీడీపీ ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. పలాసలో ఆదివారం టీడీపీ యువనేత నారా లోకేష్ శంఖారావం సభలో రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలూ మోసపోయారన్నారు. యువత, మహిళ, రైతులు ఎవరిని అడిగినా సైకో పోవాలి-సైకిల్ రావాలి అంటున్నారు. జగన్ రెడ్డి చేసిన పాపాలు అనేకం ఉన్నాయి. రాష్ట్రం తగలబడి పోయింది. యువతకు 2.30 లక్షల ఉద్యోగాలు లేవు, జాబ్ కేలండర్ లేదు, తాజాగా దగా డీఎస్సీ ప్రకటించారు. జగన్ రెడ్డి ఎక్కడన్నా కనిపిస్తున్నారా? పరదాలు కట్టుకుని, చెట్లు కొట్టి దొంగచాటుగా వెళ్లే వ్యక్తి జగన్ రెడ్డి. పలాస మెయిన్ రోడ్డులో తట్ట మట్టి కూడా వేయని అప్పలరాజు.. అక్కడ సెల్ఫీలు తీసుకోవాలి. అడ్డంగా తవ్వేసిన సూదికొండ, నెమలికొండ దగ్గర సెల్ఫీలు దిగాలి. అడుగడుగునా అవినీతి చేసి పలాస పరువు తీశారు. స్టీల్ కుర్చీల వద్దనుంచి స్టీల్ ప్లాంట్ వరకు నేనే ఎంపీనని అప్పల్రాజుకు చెబుతున్నా. వైసీపీ ఎంపీలు ఎవరో ప్రజలకు తెలుసా? బాబాయి హత్య ఎవరు చేశారో ప్రజలు అందరికీ తెలుసు. విశాఖలో భూకబ్జాలు చేసిన ఎంపీ ఎవరో ప్రజలందరికీ తెలుసు. అశ్లీలంగా వీడియోలు తీయడం, రీల్స్ చేయడం తప్ప వైసీపీ ఎంపీలు చేసింది శూన్యం. సోషల్ మీడియాలో తప్ప ఇక్కడి కిడ్నీ ఆసుపత్రి ఎవరికీ ఉపయోగపడటం లేదు. ఎన్నికలకు ముందు ఫోటోలు దిగడానికి తప్ప పేషెంట్లకు ఉపయోగపడని కిడ్నీ సెంటర్ పెట్టారు మంత్రి అప్పలరాజు, అక్కడ నెఫ్రాల జిస్ట్ లేరు. పబ్లిసిటీ కోసమే బిల్డింగులు కట్టి ఓట్లు అడగడానికి వస్తున్నారు, అప్రమత్తంగా ఉండండి. ఉద్దాన ప్రాంతానికి మొదటగా దివంగత నేత ఎర్రన్నాయుడు నీళ్లిచ్చారు, ఇప్పుడు కాలువలు, ప్రాజెక్టుల నిర్వహణకు కూడా నిధుల్లేవు.



లోకేష్ మంత్రిగా ఉన్నపుడు సుజల స్రవంతి పెట్టి తాగునీటి పథకాలను ఏర్పాటుచేశారు. కక్షసాధింపు చర్యలకు, భూకబ్జాలకు తప్ప మరో అభివృద్ధి పనికి ప్రాధాన్యత ఇవ్వని నాయకుడు ప్రస్తుతం పలాస ఎమ్మెల్యేగా ఉన్నారు.

తిత్లీ తుపాను వచ్చినపుడు పొరుగునే పర్యటిస్తూ ఇక్కడకు రాని మనసులేని వ్యక్తి జగన్. తిత్లీ తుపాను సమయంలో ఇక్కడే 10రోజులు ఉండి బాధితులను ఆదుకున్న సమర్థవంత నేత లోకేష్. మత్స్యకార మంత్రి అప్పలరాజు ఈ ప్రాంతంలో ఏ ఒక్కరికైనా మేలుచేశాడా? మళ్లీ పలాస అభివృద్ధి జరగాలంటే పలాస ఎమ్మెల్యేగా శిరీషను గెలిపించాలి. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తోనే రాష్ట్రంతో ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధి సాధ్యం. పవన్ కళ్యాణ్ మనతో కలిశాక జగన్ నిద్రలేని రాత్రులు గడుపుతు న్నారు. జగనన్న బాణం తిరిగి ఆయనకే గుచ్చుకొని కొట్టుమిట్టాడుతున్నాడు. పలాస కేడర్ లో కొత్త ఉత్సాహం నింపిన లోకేషన్నకు రామ్మోహన్‌నాయుడు పత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

---

# యువగళంతో చరిత్ర సృష్టించిన లోకేష్

***- పలాస శంఖారావం సభలో నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి వెలిగడ దుర్గారావు***

పలాస: యువగళంలో 3,132కి.మీ పాదయాత్రచేసి టీడీపీ యువనేత నారా లోకేష్ చరిత్ర సృష్టించారని శ్రీకాకుళం జిల్లా పలాస నియోజక వర్గ జనసేన ఇన్‌చార్జి వెలిగడ దుర్గా రావు అన్నారు. పలాసలో ఆదివారం జరిగిన లోకేష్ శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో చదివిన లోకేష్ ఎక్కడ.. పేపర్లు కొట్టేసిన జగన్‌రెడ్డి ఎక్కడ అని ఎద్దేవా చేశారు. వచ్చే 60రోజులు ఇదే ఉత్సాహంతో జనసేన, టీడీపీ శ్రేణులు పనిచేయాలి. జలయజ్ఞాన్ని ధనయజ్ఞం చేసిన వ్యక్తి జగన్‌రెడ్డి. శ్రీకాకుళం జిల్లాకు నీరు రాకుండా అన్యాయం చేశాడు.

కొత్తూరు రిజర్వాయర్, ఆఫ్‌షోర్ రిజర్వాయర్ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. స్థానిక మంత్రి సీదిరి అప్పల్రాజు అన్నింటిలో దోపిడీ చేశారు. ఈ జంగి ల్ రాజ్ ఏ కొండనూ వదిలిపెట్టలేదు. 2019లో పోర్ట్ వస్తుందని చెప్పిన అప్పల్రాజు ఇప్పుడు ఏంసమాధానం చెబుతారు? నియోజకవర్గంలో ఎక్క డా ఒక్కరోడ్డు నిర్మించలేదు.

అప్పల్రాజు వందలకోట్లు అవినీతికి పాల్పడి.. తమకు కావాల్సినవారి ప్రాంతాల్లో మాత్రం రోడ్లు వేసుకున్నారు. పవన్ కళ్యాణ్ పోరాటం వల్లే ఇక్కడ కిడ్నీ యూనిట్, దయాలసిస్ సెంటర్లు వచ్చాయి.

ఈస్ట్‌కోస్ట్ కారిడార్ నిర్మించి మత్స్యకారులను ఆదుకోవాలి. జల్ జీవన్ మిషన్ కింద రూ.700కోట్లు వస్తాయని మంత్రి అంటున్నాడు. అయితే ప్రధాని మోదీ ప్రకటించిన పథకంలో భాగంగానే ఆ నిధులు ఎన్నికల చివరలో వచ్చాయి. అభివృద్ధి కావాలంటే జనసేన-టీడీపీ ప్రభు త్వం రావాలి. మన ప్రభుత్వం వచ్చాక ఆఫ్‌షోర్ ప్రాజెక్ట్, మద్దూరు తది తర జలాశయాల పనులన్నీ పూర్తిచేయాలి. జీడిమామిడి రైతులు, సంఘా లకు సబ్సిడీ ఇచ్చి, మద్దతు ధర, గోడౌన్ సౌకర్యం కల్పించాలి. మత్స్య కారుల కోసం విశాఖ -పారాదీప్ కారిడార్ నిర్మించాలని కోరారు.

# అన్ని వర్గాలకు ఆత్మబంధువులా లోకేష్

***పలాస శంఖారావం సభలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గౌతు శిరీష***



పలాస: యువగళం పాదయాత్రతో టీడీపీ యువనేత నారా లోకేష్ అన్నివర్గాలకు ఆత్మ బంధువయ్యారని శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గౌతు శిరీష అన్నారు. పలాసలో ఆదివారం జరిగిన లోకేష్ శంఖారావం సభలో ఆమె మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో తీరికలేకుండా ఉన్నప్పటికీ కూడా కార్యకర్తలతో మమేకమయ్యేందుకు రోజుకు 3 నియోజకవర్గాల్లో లోకేష్ శంఖా రావం పూరిస్తున్నారన్నారు. టీడీపీ కార్యకర్తల ను వేధిస్తున్న పశువుకన్నా హీనమైన వ్యక్తి ఇక్కడ మంత్రిగా ఉన్నారు. కిరాయి గూండా లతో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నాడు. అయిదేళ్లలో పలాసలో మీరు చేసిన అభివృద్ధి ఏమిటి? చంద్రబాబు తెచ్చిన దయాలసిస్ సెంటర్‌ను, కిడ్నీ హాస్పటల్‌ను వారు తెచ్చినట్లుగా చెప్పుకుంటున్నారు. కనీసం అక్కడ మూత్రపిండాల వ్యాధి నిపుణులైన డాక్టర్‌ను కూడా నియమించకుండా గొప్పలు చెప్పుకుంటున్నారు. నియోజకవర్గంలో కొండ లన్నింటినీ కరిగించిన ఘనత మంత్రిదే. కేటీ రోడ్డు పూర్తికాలేదు కానీ, ఆయన ఇంటి ముంధు ప్రగతిభవన్ పూర్తయింది. మందస మండలంలో సాగునీటికి ఇబ్బంది లేదంటే అందుకు గతంలో గౌతు శివాజీ చేసిన కృషే కారణం. వరహాలగడ్డ ప్రాజెక్టును పూర్తిచేసింది కూడా టీడీపీనే. 30సంవత్సరాలుగా గౌతు కుటుంబం నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషిచేసింది. టీడీపీ చేసిన అభివృద్ధి కళ్లకు స్పష్టంగా కన్పిస్తోంది, రామకృష్ణాపురంలో 2 వేల ఇళ్లు కట్టాం. అభివృద్ధి అంటే పనికిరాని జులాయి వెదవలతో మాపై దుష్ప్రచారం చేయడం కాదు. గత అయిదేళ్లలో వేధింపులే వైసీపీ పాలకులు చేసిన అభివృద్ధి. అర్ధరాత్రి జేసీబీలతో ఇళ్లు కూలగొట్టిస్తున్నారు. అయి దేళ్లుగా ఎంత వేధించినా కార్యకర్తలు మా వెన్నంటి ఉన్నారు, వారందరికీ పాదాభి వందనం. వజ్రపుకొత్తూరు, పలాస మున్సి పాలిటీల్లో నీటిఎద్దడి తీవ్రంగా ఉంది. టీడీపీ అధికారంలోకి వచ్చాక పూర్తిస్థాయిలో సమస్య పరిష్కరిస్తాం. మళ్లీ చంద్రబాబు అధికారంలోకి వస్తేనే అఫ్ షోర్ ప్రాజెక్ట్ పూర్తవుతుంది. జీడి పిక్కల వ్యాపారులను పోలీసు కేసులతో వేధిస్తు న్నారు, గతంలో జీడిపిక్కలకు రూ.14వేలు ఉన్న రేటు ఇప్పుడు ఏడువేలకు పడిపోయింది. పలాస నియోజకవర్గం నుంచి చాలామంది వలస వెళ్తున్నారు, ఈ ప్రాంత వాసులకు ఆర్మీ పరీక్షలకు శిక్షణ కేంద్రం ఏర్పాటుచేయాలి. అరబ్ దేశాలకు వెళ్లే స్థానికులు దళారుల చేతి లో మోసపోతున్నారు. ఎంపీ రామ్మోహన్ నాయుడు చొరవతో చాలామంది స్వగ్రామానికి చేరుతున్నారు. పలాసలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ పెట్టి విదేశాలకు వెళ్లేవారికి పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వాలి. పలాసలో బీసీ స్టడీసర్కి ల్స్ ఏర్పాటు చేసి ఉద్యోగాలకు శిక్షణ ఇప్పిం చాలి. మత్స్యకారులకు వలలు ఇవ్వలేని చేత గాని మంత్రి ఇక్కడ ఉన్నాడు. అబద్దాల పత్రి కలు, చానళ్లను పెట్టుకుని శునకానందం పొం దుతున్నాడు. వైసీపీ నేతలకు, తాగుబోతులకు కేంద్రాలుగా ఫిష్ మార్టులు తయారయ్యాయి, మత్స్యకారుల కోసం కోల్డ్ స్టోరేజి ఏర్పాటు చేయాలి. యువతకు ఉద్యోగాలు కల్పించే పరి శ్రమలను పలాసకు రప్పించాలి. చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్ర యువతకు ఆశాకిరణం, రెండునెలల్లో రాబోయే మన ప్రభుత్వంలో యువతకు భరోసా కల్పిస్తాం. తిత్లీ తుఫాన్ సమయంలో మందస వచ్చిన నారా లోకేష్ 12రోజులు ఇక్కడే ఉండి అందించిన సేవలు అనిర్వచనీయమని శిరీష అన్నారు.

---

# యువనేత లోకేష్‌కు పలాస ప్రజల విన్నపాలు

## అధికారంలోకి వచ్చాక అండగా నిలుస్తామని భరోసా





పలాస: శంఖారావం కార్యక్రమంలో భాగంగా పలాస నియోజకవర్గం కేదారిపురం విచ్చేసిన యువనేత లోకేష్ కు నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన వివిధవర్గాల ప్రజలు వారు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. ఐటిడిఎలో అన్ని ఉద్యోగాలు గిరిజనులతోనే భర్తీచేయాలని, పలాస కేంద్రంగా ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ఏర్పాటుచేయాలని ఆదివాసీ ఐక్యసేవా సంఘం ప్రతినిధులు విన్నవించారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని ఎపి రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు కోరారు. జీడిపంటకు మద్దతు ధర కల్పించి జీడిరైతులను ఆదుకోవాలని, అదేవిధంగా జీడి పిక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి 80 కేజీల పిక్కల బస్తా రూ.16వేలకు కొనుగోలు చేయాలని శ్రీకాకుళం జిల్లా రైతాంగ సమస్యల సాధన కమిటీ, పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండలాల




జీడిరైతుల ఐక్యవేదిక ప్రతినిధులు విజ్ఞప్తిచేశారు. యాదవులను బిసి డి నుంచి బిసి బిలోకి చేర్చాలని పలాస యాదవ సంఘ ప్రతినిధులు కోరారు. వజ్రపుకొత్తూరు మండలంలో 12పంచాయితీలు చేపలవేటపై ఆధారపడి ఉన్నాయని, మినీ జెట్టీ నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని, ప్రత్యేకంగా మత్స్యకార గురుకుల పాఠశాల ఏర్పాటుచేయాలని మత్స్యకార సంఘ ప్రతినిధులు విన్నవించారు. కేవటి కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చాలని ఆ కుల పెద్దలు నారా లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కష్టాల్లో ఉన్న స్వర్ణకారుల సంక్షేమం కోసం కృషిచేయాలని కాశీబుగ్గ శ్రీ కంచి కామాక్షి స్వర్ణకారుల సేవాసంఘం యువనేత లోకేష్ విజ్ఞప్తి చేసింది. వివిధవర్గాల వినతులను సావధానంగా విన్న లోకేష్ టిడిపి-జనసేన ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నివర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.



## టీడీపీ కంచుకోట ఇచ్ఛాపురం

**- శంఖారావం సభలో ఎమ్మెల్యే బెందాళం అశోక్**



ఇచ్ఛాపురం: గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు రాష్ట్రాన్ని ఒకవిజన్‌తో ముందుకు నడిపించారు. అయిదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి మచ్చుకైనాలేదని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం టీడీపీ ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. ఇచ్ఛాపురంలో ఆదివారం టీడీపీయువనేత లోకేష్ శంఖారావం సభలో అశోక్ మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రజల్లోకి వస్తుండటంతో ముఖ్యమంత్రి జగన్‌కు భయం పట్టుకుందన్నారు. తప్పుడు కేసులు పెట్టి 53రోజులు జైలులో పెట్టారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ 130 దేశాల్లో ఆయనకు సంఘీభావంగా ఆందోళనలు జరిగాయి. ఇచ్ఛాపురం నియోజకవర్గాన్ని ఎప్పటికీ తెలుగుదేశంపార్టీకి కంచుకోటగా నిలుపుతాం. పార్టీ కేడర్‌లో ఉత్తేజం నింపి, రానున్న ఎన్నికలకు కార్యోన్ముఖులను చేసేందుకు యువనేత నారా లోకేష్ శంఖారావం యాత్ర చేపట్టారు. రాక్షసపాలకుడితో పోరాడేందుకు కార్యకర్తలంతా నడుంకట్టాలి, ప్రతి కార్యకర్త ఒక లోకేష్‌లా తయారు కావాలి. అరాచకపాలనపై పోరు సాగించేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కలిసి రావడం రాష్ట్రానికి శుభశూచకం. ఇచ్ఛాపురం నుంచే జగన్ పతనానికి నాంది పలుకుతాం, మరోసారి పసుపుజెండాను ఎగురవేస్తామని అశోక్ ధీమావ్యక్తం చేశారు.

## విధ్వంసమే జగన్ విధానం

**- ఇచ్ఛాపురం జనసేన ఇన్‌ఛార్జి దాసరి రాజా**



ఇచ్ఛాపురం: టీడీపీ అధినేత చంద్రబాబుది అభివృద్ధి విజన్ అయితే సీఎం జగన్‌ది విధ్వంసకర విధానామని ఇచ్ఛాపురం జనసేన ఇన్‌ఛార్జి దాసరి రాజా అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ఆదివారం జరిగిన టీడీపీ యువనేత నారా లోకేష్ శంఖారావం సభలో రాజా మాట్లాడుతూ మహాకవి శ్రీశ్రీ చెప్పినట్లుగా పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్ల తప్ప అనే సూక్తిని ఆదర్శంగా తీసుకుని జగన్‌రెడ్డిని గద్దె దింపేందుకు ప్రతిఒక్కరు ముందుకు రావాలని పిలుపు ఇచ్చారు. చంద్ర బాబుది అభివృద్ధి విజన్ అయితే జగన్‌రెడ్డిది విధ్వంసక విధానమని దుయ్యబట్టారు. విజన్ 2020 అంటూ చంద్ర బాబు ముందు చూపుతో అమలు చేసిన విధానాలతో హైదరాబాద్ ఎంతో అభివృద్ధి చెందింది.అన్ని ప్రాంతాలకు స్వాతంత్ర్యం వచ్చినా ఇచ్ఛాపురానికి మాత్రం స్వాతంత్ర్యం రాలేదు. వంశధార ప్రాజెక్టును పూర్తి చేసేందుకు చంద్రబాబు కృషిచేస్తే..జగన్‌రెడ్డి వచ్చిన తర్వాత నీరుగార్చారు. కులధృవీకరణ పత్రాలు ఇవ్వకపోవడంతో ఎంతో మంది పేద విద్యార్థులు నష్టపోతున్నారు. ఇచ్ఛాపురంలో 30వేల మందికిపైగా కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉన్నారు. జగన్‌రెడ్డి వచ్చిన తర్వాత కిడ్నీ వ్యాధిగ్రస్తులను పట్టించుకోవడంలేదు.200పడకల ఆసుపత్రిలో కనీసం మూత్రపిండాల వైద్యులు లేరు. ఇచ్ఛాపురం మినీస్టేడియం ఏర్పాటు సమస్య సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉంది. జనసేన-టీడీపీ ప్రభుత్వంతో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందనిఆశిస్తున్నాం.మనమేఅధికారపక్షం, మనమే ప్రతిపక్షం ఇగోలు వీడి జనసేన-టీడీపీకలిసి చేయాలని దాసరి రాజా కోరారు.

# రాష్ట్రం కోసమే లోకేష్ శంఖారావం

**ఇచ్ఛాపురం సభలో రామ్మోహన్ నాయుడు**



ఇచ్ఛాపురం: రాష్ట్రప్రజలందరి గొంతును యువగళంగా మార్చుకుని టీడీపీ యువనేత నారా లోకేష్ పాదయాత్ర చేశారని శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఇచ్ఛాపురంలో తెలుగుదేశం ఎప్పుడు ఏ కార్యక్రమం చేసినా పసుపు జాతరే అన్నారు. ఇచ్ఛాపురంలో ఆదివారం లోకేష్ శంఖారావం సభలో రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ ఇచ్ఛాపురంలో యువగళం పాదయాత్ర ముగించాల్సి ఉన్నా అనుకోని కారణాల వల్ల లోకేష్ రాలేకపోయారన్నారు. ఇచ్ఛాపురం వస్తాననే మాట ప్రకారం లోకేష్ నేడు ఈ గడ్డపై శంఖారావంతో అడుగుపెట్టారన్నారు. జగన్‌రెడ్డి పాలన అంతానికి లోకేష్ శంఖారావం పూరించారు. ఈ శంఖారావం మన కోసం, రైతులు, యువకులు, బడుగు, బలహీనవర్గాల కోసం. జగన్‌రెడ్డిని నమ్మి రాష్ట్రం అన్నివిధాల నష్టపోయింది. ఐదేళ్ల తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమైన జగన్‌రెడ్డి ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు. చంద్రబాబు ఢిల్లీ వస్తే.. పాత్రికేయులు ఏం అడుగుతారోనని జగన్‌రెడ్డి గుండెల్లోరైళ్లు పరిగెత్తాయి, జగన్‌రెడ్డి ఢిల్లీ వస్తే ఆ పార్టీ ఎంపీలు ఒక్కరు కూడా రాలేదు.జగన్‌రెడ్డి పని అయిపోయిందని వైసీపీ నేతలకు కూడా తెలిసిపోయింది, ఒకరు దుబాయి పారిపోయారు, మరికొందరు నియోజకవర్గాలకు పారిపోయారు. అనేక తుఫానులను ఎదుర్కొన్నాం, జగన్‌రెడ్డిని ఓడించడం పెద్ద లెక్క కాదు. 2014-19 మధ్య కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. టీడీపీ అధికారంలోకి వస్తే పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు అన్నీ పూర్తిచేస్తాం. టీడీపీ అంటే తెలుగు ప్రజల గుండెల్లో ఉండే పార్టీ. పార్లమెంట్‌లో రాష్ట్ర సమస్యలపై టీడీపీ గట్టిగా పోరాడింది. 25 మంది ఎంపీలను ఇస్తే హోదా తెస్తామన్న జగన్‌రెడ్డి మాట తప్పారు. జగన్‌కు ప్రజల వద్దకు వెళ్లి ఓట్లడిగే దమ్ములేక భయపెట్టి ఓట్లు వేయించుకునేందుకు కుట్ర పన్నుతున్నాడు. ప్రకృతి విపత్తులకే భయపడని మేం... జగన్ ఉడత ఊపులకు భయపడతామా? రాబోతున్న కాలంలో ఇచ్ఛాపురం నియోజకవర్గం అభివృద్ధి బాట పట్టాలంటే టీడీపీని గెలిపించాలి. టీడీపీ హయాంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. రైతులకు సాగునీటి కాల్వల కోసం కోట్లరూపాయలు ఖర్చుపెట్టాం. వైసీపీపాలనలో అయిదేళ్లలో కాలువల్లో తట్టెడు మట్టి తీసిన పాపాన పోలేదు. టీడీపీ-జనసేన ప్రభుత్వం వస్తేనే రాష్ట్రంలో సమగ్రాభివృద్ధి సాధ్యమని ప్రజలు గుర్తించాలి. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పసుపుజెండా ఎగురవేసి లోకేష్‌కు కానుకగా ఇద్దాం. ప్రత్యేక హోదా తెస్తానంటే నమ్మి ఎంపీలను గెలిపిస్తే జగన్ తరువాత కేసుల భయంతో కేంద్రం ముందు మోకరిల్లాడు. తెలుగువారి గళం ఢిల్లీలో గట్టిగా వినపడాలంటే తెలుగుదేశంపార్టీకి ఘనవిజయం అందించాలి. లోకేష్ రెడ్‌బుక్‌లో పేర్లున్న అధికారులు,నేతలు ఇకపై రోజులు లెక్కపెట్టుకోవాల్సిందే. శంఖారావం సభలద్వారా రాబోయే ఎన్నికలకు యువనేత లోకేష్ దిశానిర్దేశం చేయబోతున్నారని రామ్మోహన్‌నాయుడు అన్నారు.

# అక్రమాలను ప్రశ్నించినందుకు అట్రాసిటీ కేసు పెట్టారు

**యువనేత లోకేష్ ఎదుట ఓ కార్యకర్త ఆవేదన**

ఇచ్ఛాపురం:అధికారపార్టీ అక్రమాలను ప్రశ్నించినందుకు తనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి వేధిస్తున్నారని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గం కంచిలి మండల తెలుగుదేశంపార్టీ కార్యదర్శి, ప్రస్తుత ఎంపీటీసీగా ఉన్న మాదిన రామారావు ఆవేదన వ్యక్తంచేశారు. శంఖారావం సభ సందర్భంగా రామారావు ఆదివారం యువనేతను కలిసి వైసీపీ నేతల వేధింపులను ఏకరువుపెట్టారు. నియోజకవర్గంలో వైసీపీ నేతల అక్రమ ఇసుక, మట్టి తవ్వకాలపై ప్రశ్నిస్తున్నందుకు తమపై కక్షగట్టిన వైసీపీ ప్రభుత్వం అట్రాసిటీ కేసు నమోదుచేసి ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు.అయినప్పటికీ తెలుగుదేశంపార్టీని మండలంలో ముందుకు తీసుకెళ్లేందుకు అహర్నిశలు పాటుపడుతున్నామని చెప్పారు.యువనేత లోకేష్ స్పందిస్తూ...ఓటమి భయంతోనే టీడీపీ కార్యకర్తలు,నాయకులపై వైకాపా అక్రమకేసులు నమోదు చేయిస్తోందని ధ్వజమెత్తారు.అధికారంలోకి రాగానే తప్పుడుకేసులు పెట్టిన వైసీపీ సైకోలతోపాటు అధికారులపై కూడా కఠినచర్యలు తీసుకుంటామని, మరో రెండునెలలు ఓపిక పట్టాలన్నారు. పార్టీ అన్నివిధాలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

**యువనేతను కలిసిన సామంత కులస్తులు**

ఇచ్ఛాపురంలో సామంత సామాజికవర్గీయులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సామంత కులానికి చెందినవారు రాష్ట్రంలో 40వేల మంది వరకు ఉన్నారన్నారు. సామాజికం గా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నాం. దినసరి కూలీ లుగా జీవితం గడుపుతున్నామని, 50ఏళ్లకే పెన్షన్ వర్తింపజేయాలని, అతిరస కార్పొరేషన్‌లో తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. తమకు ఆర్థికంగా చేయూత అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అధికారంలోకి వచ్చాక సామంతకులస్తులకు న్యాయం చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.





# ఇచ్ఛాపురంలో నారా లోకేష్‌కు వినతుల వెల్లువ

ఇచ్ఛాపురం: శంఖారావం కార్యక్రమంలో పాల్గొనేందుకు శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వచ్చిన టీడీపీ యువనేత లోకేష్‌ను కలుసుకున్న పలువురు స్థానికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖజిల్లాల్లో ఉన్న సాంప్రదాయ మత్స్య కార కండ్ర కులస్తులను ఎస్టీలుగా గుర్తించడంతోపాటు చట్టసభల్లో అవకాశం కల్పించాలని ఆసామాజికవర్గీయులు విన్నవించారు. శ్రీకాకుళంలో సాంకేతిక కారణాలవల్ల తిత్లీ తుఫాను పరిహారం పొందలేని 7వేల మందికి న్యాయం చేయాలని మరి కొందరు కోరారు. వంశధార-బహుదా నదిని అనుసంధానించి ఇచ్ఛాపురం నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించాలని రైతులు విన్నవించారు.శ్రీకాకుళం జిల్లాలో 1998 డీఎస్సీ క్వాలిఫై అయిన 350మందిని రెగ్యులరైజ్ చేయాలని నిరుద్యోగ టీచర్లు విజ్ఞప్తి చేశారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో బెంతో ఒరియా కులంవారికి ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు ఇప్పించాలని ఆ సామాజిక వర్గీయులు కోరారు. గోపాల మిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలని జగన్ ప్రభుత్వం హయాంలో ఉద్యోగాలు కోల్పోయిన బాధితులు విన్నవించారు.

ఎక్స్‌సర్వీస్ మెన్లను అన్ని విధాలుగా ఆదుకోవాలని మాజీ సైనికులు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో 40 వేల మందికి పైగా ఉన్న ఆర్ఎంపీ, పీఎంపీలకు గుర్తింపు సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆర్ఎంపీ డాక్టర్లు విన్నవించారు. అగ్రిగోల్డ్ కంపెనీ మోసానికి బలైన తమకు న్యాయంచేయాలని అగ్రిగోల్డ్ బాధితులు కోరారు. అందరి సమస్యలను ఓపిగ్గా ఆలకించిన లోకేష్ అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.













చైతన్యరథం



# వెల్లివిరిసిన చైతన్యం



















# జగన్ మేనమామ కాదు కంసమామ

- పాఠ్యపుస్తకాల ముద్రణనూ వదలని వైసీపీ అవినీతి చీడ పురుగులు
- టెండర్ల పేరుతో రూ.120 కోట్ల అవినీతికి స్కెచ్
- కమీషన్ల కోసమే పాత విధానాన్ని రద్దు చేసి కొత్త విధానం
- టెండర్‌ను తక్షణమే రద్దు చేసి పాత పద్ధతిని కొనసాగించాలి...
- ధ్వజమెత్తిన టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి



అమరావతి: రాష్ట్రంలో అన్ని రంగాల్లో దోపిడీ పర్వం కొనసాగిస్తున్న జగన్‌రెడ్డి చివరకు చీడ పురుగు మాదిరి స్కూల్ పిల్లలు చదువుకునే పుస్తకాల ముద్రణలో కూడా అవినీతికి పాల్పడుతున్నాడని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన సాక్ష్యాధారాలతో సహా పాఠ్య పుస్తకాల ముద్రణలో జగన్‌రెడ్డి అండ్ కో దోచుకుంటున్న వైనాన్ని బయటపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడీకి కాదేదీ అనర్హం అన్నట్లుగా అన్నింటిలోనూ జగన్‌రెడ్డి లూటీ చేస్తున్నాడని విమర్శించారు. నిస్సిగ్గుగా స్కూల్ పిల్లలు చదువుకునే పాఠ్య పుస్తకాల ముద్రణలో కూడా దోపిడీ చేస్తున్నాడు. పైపెచ్చు రాష్ట్రంలో విద్యావ్యవస్థ దేశంలోనే నెం.1 అని ప్రచారం చేసుకుంటున్నాడని దుయ్యబట్టారు. స్కూల్ పిల్లలను అడ్డుపెట్టుకొని అత్యధికంగా దోపిడీ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి.దోపిడీలు, అవినీతి చేయటంలో దేశంలోనే జగన్‌రెడ్డి నెం.1 అన్నారు.

## విద్యావ్యవస్థ సర్వనాశనం

స్కూలు పిల్లలకు మేనమామ అని చెప్పుకుంటున్న ఈకంసమామ అన్నిరంగాలను నాశనం చేసినట్లు గానే విద్యా వ్యవస్థను కూడా నాశనం చేశాడు.పని చేసేటటువంటి ప్రభుత్వ పాఠశాలలను మూసేసి ఉపాధ్యాయుల నియామకాలు జరపకుండా,ఉన్నవారికి జీతాలు కూడా సరిగా ఇవ్వకుండా,వాళ్ళను మద్యందుకాణాల ముందు నించోపెట్టి అగౌరవ పరిచాడు. స్కూల్ పిల్లలకు సౌకర్యాల కల్పనలో కూడా జగన్ భారీగా అవినీతికి పాల్పడుతున్నాడని పట్టాభి విమర్శించారు.

## అభ్యర్థులు కరువు.. అందుకే సత్తిబాబు కుటుంబానికి 5 సీట్లు..

ప్రస్తుతం వైకాపా ప్రభుత్వ పరిస్థితి మునిగిపోతున్న నావ లాగా ఉంది. ఓటమి తప్పదని అర్థమయ్యే పోటీ చేసేందుకు అందరూ విముఖత చూపుతున్నారు. అభ్యర్థులు దొరకక విద్యాశాఖ మంత్రి బొత్స సత్య నారాయణ కుటుంబానికి 5 సీట్లు కట్టబెట్టారు. 5 చోట్ల ఎన్నికలు ప్రచారం నేను చేయలేనని మంత్రి ప్రాధేయపడితే ఎన్నికల ఖర్చు కోసం పాఠ్య పుస్తకాల ద్వారా డబ్బును పోగేసేందుకు పెద్ద కుంభకోణానికి తెరలేపారని పట్టాభి ఆరోపించారు.

## రూ.100 నుండి రూ.120 కోట్లు దోపిడీ

2022లో పేపర ధర టన్ను రూ.1 లక్ష ఉన్న రోజున ఒక్కో పేజీ ముద్రణకు 23 పైసల ధర నిర్ణయించిన జగన్ సర్కార్ నేడు పేపర ధర భారీగా తగ్గిన పరిస్థితుల్లో కూడా ఒక్కో పేజీ ముద్రణకు 34.2 పైసల ధర నిర్ణయించింది. గతంలో ప్రభుత్వమే పేపర్‌ను కొనుగోలు చేసి పాఠ్యపుస్తకాల ముద్రణకు ప్రింటర్స్‌కు అందించే విధానం ఉంటే ఈ రోజున ఆ విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. ప్రభుత్వమే పేపర్ కొనుగోలు చేస్తే నేడు తక్కువ ధరకే మార్కెట్లో పేపర్ అందుబాటులో ఉందనే విషయం మంత్రి బొత్సకు తెలియదా! ప్రభుత్వమే పేపర్‌ను కొనుగోలు చేసి ప్రింటర్స్‌కు అందిస్తే తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి కోట్ల రూపాయిలు ఆదా అయ్యే పరిస్థితుల్లో నేడు పేపర్ కొనుగోలు కూడా బినామీ ప్రింటర్స్‌కు వదిలేసి భారీ కుంభకోణానికి తెరలేపారని పట్టాభి ఆరోపించారు.

## జ్యుడిషియల్ ప్రివ్యూలో హెచ్చరించినా బేఖాతర్..

తమిళనాడు న్యూస్ ప్రింట్ అండ్ పేపర్ లిమిటెడ్, ఏపీ ఆఫ్‌సెట్ ప్రింటింగ్ అసోసియేషన్ ప్రతినిధులు జ్యుడిషియల్ ప్రివ్యూలో మార్కెట్లో పేపర్ ధర తగ్గిన అంశాన్ని ప్రస్తావించి, ఈ టెండర్ ద్వారా ప్రభుత్వానికి కోట్ల రూపాయిల నష్టం అని తెలిపినా జగన్ ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. పేపర్‌ను ప్రింటర్సే కొనుగోలు చేసుకొని పాఠ్య పుస్తకాలను ముద్రించాలనే నిబంధనను పెట్టి మంత్రి బినామీల చేత బిడ్ వేయించారు. గతంలో రిజిస్ట్రేషన్ అయిన సంస్థలకు మాత్రమే టెండర్‌కు బిడ్ వేసేందుకు అవకాశమిచ్చేవారు. కానీ నేడు జగన్ ప్రభుత్వం ఆ నిబంధనను రద్దుచేసి కనీసం రిజిస్ట్రేషన్ కూడా పూర్తి కానటువంటి సంస్థలకు కూడా టెండర్‌లో పాల్గొనేందుకు అవకాశం కల్పించారు. ఆ విధంగా మంత్రి బొత్స తన బినామీలను తెరమీదకు తెచ్చి, కోట్లు దండుకుంటున్నాడు. తమిళనాడు న్యూస్ ప్రింట్, పేపర్ లిమిటెడ్ సంస్థకు చెల్లించవలసిన బిల్లులు రూ.200 కోట్లు చెల్లింపులు చేయకపోవటంతో తమిళనాడు ప్రభుత్వం ముందు రాష్ట్ర ప్రతిష్ట దిగజారిందని పట్టాభి తప్పుబట్టారు.

## ముఖ్యమంత్రి కనుసన్నల్లోనే భారీ స్కాం...

గత విధానాన్ని మార్చి కొత్త విధానం పేరుతో భారీగా అవినీతికి ప్రణాళికలు రూపొందించారు. దీనిలో ముఖ్యమంత్రి కనుసన్నల్లో మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్, సీఎం కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి ముఖ్య భూమిక పోషించారని పట్టాభి ఆరోపించారు.

## గతంతో పోలిస్తే రూ.120 కోట్లు అదనం..

2022లో పేపర్ ధర టన్ను లక్ష రూపాయలు పలికిన రోజుల్లోనే ప్రభుత్వం పాఠ్య పుస్తకాల ముద్రణకు పేపరు కూడా ముద్రణా సంస్థ సమకూర్చుకునే విధానంలో పిలిచిన టెండర్‌లో 5.14కోట్ల పుస్తకాలు, 679.77 కోట్ల పేజీలకు రూ.160.63 కోట్లకు టెండర్ పిలిచారు. అంటే ఒక్కో పేజీ ముద్రణకు పేపర్‌తో కలిపి 23పైసలు కనీస ధరగా ప్రభుత్వం నిర్ణయించింది. కానీ నాడు ముద్రణా సంస్థలేవీ తామే పేపర్ సమకూర్చుకునే విధానంలో పాఠ్యపుస్తకాలు ముద్రించటానికి ముందుకు రాకపోవటంతో ఆ ప్రక్రియను నిలిపివేశారు. ఆ విధంగా పేపర ధర అధికంగా ఉన్న రోజుల్లోనే పాఠ్య పుస్తకాల ముద్రణకు పేజీకి 23 పైసలు నిర్ధారించిన జగన్‌రెడ్డి సర్కార్.. నేడు పేపర్ ధర భారీగా తగ్గి టన్ను కేవలం రూ.85 వేలకు అందుబాటులోకి వచ్చిన సందర్భంలో 4.78 కోట్ల పుస్తకాలు, 739.58 కోట్ల పేజీలకు రూ.253 కోట్లకు భారీ టెండర్ పెట్టారు. ప్రస్తుతం పేపర్ ధర 2022తో పోలిస్తే భారీగా తగ్గిన నేపథ్యంలో ముద్రణకు ఒక్కో పేజీకి గరిష్టంగా 21 పైసలకంటే ఖర్చయ్యే పరిస్థితి లేదు. ఆ లెక్కన 739.58 కోట్ల పేజిలకు కేవలం రూ.155 కోట్ల మాత్రమే ఖర్చవుతుంది. కానీ నేడు దాదాపు రూ.100కోట్లు అదనంగా రూ.253.75 కోట్లకు టెండర్‌ను పిలిచి రూ.100 కోట్ల భారీ దోపిడీకి రంగం సిద్ధం చేసుకున్నారు. పేపర్ నాణ్యతలో ఇంకాస్త కక్కుర్తి పడితే మరో రూ.20 కోట్ల వరకు అదనంగా దండుకోవచ్చు. ఆ విధంగా జగన్‌రెడ్డి అండతో రేపు ఎన్నికల్లో భారీగా ఓట్లు కొనుగోలుకు వెచ్చించడానికి రూ.100 నుండి రూ.120 కోట్లు పాఠ్యపుస్తకాల టెండర్లను అడ్డంపెట్టుకొని మంత్రి బొత్స సత్యనారాయణ దోచుకోవటానికి సిద్ధపడ్డాడు. టెండర్ దక్కించుకున్న సంస్థ కనీసం 33శాతం పనిని చేపట్టి నిర్దేశిత సమయంలో పనిని పూర్తిచేయాలనే నిబంధన ప్రకారం.. 6 వేల టన్నుల పేపర్ల ద్వారా పుస్తకాలను ముద్రించాలంటే కనీసం 40 మిషన్ల అవసరముంటే, 11 మిషన్లు ఉంటే చాలని టెండర్ డాక్యుమెంట్‌లో వారి బినామీలకు అనుకూలంగా నిబంధన పెట్టారు. ఈ విధానం వల్ల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఎప్పటికి అందుబాటులోకి వస్తాయో తెలియని పరిస్థితి. అదే విధంగా రాష్ట్రంలో దాదాపుగా 2 లక్షల మంది మధ్య, చిన్న తరహా ప్రింటింగ్ సంస్థల ఆధారంగా జీవిస్తున్న వారు నేడు ప్రభుత్వం చేపట్టిన ఈ విధానం వల్ల రోడ్డున పడనున్నారు. గతంలో ప్రభుత్వమే పేపర్ కొనుగోలుచేసి అందించే విధానంలో వీరందరూ ప్రభుత్వం వద్ద నుండి ప్రింటింగ్ జాబ్‌వర్క్ పొంది జీవనోపాధి పొందేవారు. కానీ నేడు పేపరు కూడా ముద్రణా సంస్థలే కొనుగోలు చేయాలన్న నిబంధనలవల్ల వీరెవ్వరూ టెండర్ ప్రక్రియలో పాల్గొనలేనటువంటి పరిస్థితి. కేవలం ఒకరిద్దరు మంత్రి బొత్స బినామీల లబ్ది కోసమే ఈ విధానం తీసుకొచ్చారు. పైకి 25 శాతం పాఠ్యపుస్తకాల ముద్రణ మధ్య, చిన్న తరహా ప్రింటింగ్ సంస్థలకు ఇస్తామని ప్రభుత్వం చెబుతున్నా, పేపర్ కూడా వారే సమకూర్చుకునే విధానంలో ఆ పని చేపట్టడానికి చిన్న ముద్రణ సంస్థలకు ఆర్థిక వెసులుబాటు ఉండదు. దీంతో ఆ 25శాతం పనులు కూడా చివరకి మంత్రి బొత్స బినామీలకు వెళ్ళవలసిందే. ఈ రూ.120 కోట్ల కుంభకోణం టెండర్‌ను తక్షణమే రద్దు చేసి పాత పద్ధతిలో తక్కువ ధరకు ప్రభుత్వమే పేపర్‌ను కొనుగోలు చేసి పాఠ్య పుస్తకాల ముద్రణ చేపట్టాలని టీడీపీ తరఫున పట్టాభి డిమాండ్ చేశారు.

# బటన్ నొక్కారు సరే.. ఆసరా సాయం ఏదీ?

- మూడు వారాలవుతున్నా ఖాతాల్లో పడని నగదు
- డబ్బు పడలేదంటే డ్వాక్రా మహిళలకు బెదిరింపులు
- సీఎస్‌కు ఆచంట సునీత లేఖ

అమరావతి: జగన్‌రెడ్డి బటన్ నొక్కి 20 రోజులవుతున్నా ఆసరా 4వ విడత సాయం ఇంతవరకూ లబ్ధిదారుల ఖాతాల్లో జమ కాలేదని తెలుగునాడు అంగన్వాడీ, డ్వాక్రా సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత అన్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) కేఎస్ జవహర్ రెడ్డికి ఆమె ఆదివారం బహిరంగలేఖ రాశారు. ఆసరా సొమ్ముపై ప్రశ్నిస్తే కుంటిసాకులు చెబుతున్నారన్నారు. సీఎం సభలకు బలవంతంగా డ్వాక్రా మహిళల తరలిస్తున్నారని, సభలకు రాకుంటే పథకాలు కట్ చేస్తామని బెదిరిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. నాలుగో విడత ఆసరా నగదు జమ చేస్తున్నామని ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి గత నెల 23వ తేదీన అనంతపురం జిల్లా ఉరవకొండ బహిరంగ సభలో ప్రకటించారు. సీఎం బటన్ నొక్కి 20రోజులవుతున్నా నేటికీ డ్వాక్రా మహిళల ఖాతాల్లో నగదు జమ కాని విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నా ను. ఆసరా ఉత్సవాలు జాతర మాదిరి వైసీపీ నేతలు ఊరూరా నిర్వహిస్తున్నారు. కొన్ని చోట్ల గ్రూపులకు చెక్కులు కూడా పంచారు. కానీ నగదు పడలేదు. డబ్బులు ఎందుకు పడలేదంటే అధికార పార్టీ నేత లు సమాధానం చెప్పకపోగా కొన్నిచోట్ల బెదిరింపులకు దిగుతున్నారు. మహిళలం దరికీ రుణమాఫీ కింద వైఎస్సార్ ఆసరా పథకం అమలు చేస్తున్నామని గొప్పలు చెప్ప డమే కానీ క్షేత్రస్థాయిలో పొదుపు సంఘా లకు లబ్ధి శూన్యం. గత టీడీపీ హయాంలో డ్వాక్రా రుణమాఫీ, పసుపు కుంకుమ ద్వారా కోటిమంది మహిళలు ఒక్కొక్కరు రూ.20వేలు లబ్ధిపొందారు. జగన్‌రెడ్డి పాల నలో ఆ పరిస్థితి లేదు. పైగా నేడు రాష్ట్రం లో కోటీ 14లక్షల మంది డ్వాక్రా మహిళ లుంటే ఆసరా సాయం లబ్ధిదారులను 79 లక్షలకే కుదించారు. ఈరకంగా 35 లక్షల మందికి మొండిచేయి చూపారు. మరోవైపు డ్వాక్రా మహిళలను ఆసరా వారోత్సవా లకు, రాజకీయ సభలకు తరలించే ముడి సరుకుగా మార్చేశారు. జిల్లా, మండలం, ఊరు ఇలా ఎక్కడ సభలున్నా పొదుపు మహిళలను బలవంతంగా తరలిస్తున్నారు. రాలేమని మొండికేస్తే సంక్షేమ పథకాల్లో కోత పెడతామంటూ దుర్మార్గంగా బెదిరిం పులకు దిగుతున్నారు. సంక్షేమ ఫలాలు పొందడం ప్రజల హక్కు కాదా? బెదిరించి మరీ ప్రభుత్వ సభలకు, ఆసరా వారోత్సవా లకు తరలించడం నిరంకుశం కాదా? పైగా సభ పూర్తయ్యే వరకూ బయటకు వెళ్లకూడదంటూ పోలీసులతో బారికేడ్లు పెట్టి కట్టడి చేయడం అమానుషం. ముఖ్య మంత్రి, మంత్రులు వచ్చే దాకా మండు టెండలో గంటల తరబడి ఎండలో నిలబడ లేక ఉక్కపోతకు గురై మహిళలు సొమ్మ సిల్లిపడిపోతున్నారు. గత టీడీపీ ప్రభుత్వం లో ఇసుక ర్యాంపుల నిర్వహణ, జనరిక్ మెడికల్ షాపుల నిర్వహణ వంటివి డ్వాక్రా మహిళలకు అప్పగిస్తే జగన్మోహన్‌రెడ్డి పాలనలో డ్వాక్రా మహిళలను బెదిరింపులకు గురిచేస్తున్నారు. ఇటు ఆసరా సాయం అందక, అటు సంక్షేమం అమలు కాక పొదుపు సంఘాల సభ్యులు నానా ఇబ్బం దులు పడుతున్నారు. డ్వాక్రా మహిళలకు వెంటనే ఆసరా సాయం అందేలా చర్యలు తీసుకోవాలని సునీత విజ్ఞప్తి చేశారు.

# అంబేద్కర్‌కు అవమానిస్తారా?



- పులివెందులలో వైసీపీ దుస్సాహసం
- వైఎస్సార్ పాదాల కింద రాజ్యాంగ నిర్మాత
- తెదేపా ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆగ్రహం

పులివెందుల: పులివెందుల పాతబస్టాండ్ వద్ద వైఎస్ ఆర్ విగ్రహం పాదాల కింద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పెట్టడం వైసీపీ నేతల దుస్సాహసానికి పరాకాష్ట అని తెలుగు దేశం ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరి అఖిల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం పెట్టానని గొప్పలు చెప్పుకుంటున్న జగన్‌రెడ్డి తన సొంత నియోజకవర్గంలో రాజ్యాంగ నిర్మాత విగ్రహాన్ని తండ్రి పాదాల కింద పెట్టడంపై ఏం సమాధానం చెబుతారన్నారు. ఇది దళి తులను అవమానించడం కాదా? జగన్‌రెడ్డికి దళితులం టే ఎంత చిన్నచూపుందో ఈ సంఘటనే నిదర్శనమ న్నారు. కడుపునకు అన్నం తినేవాడెవడూ ఇలాంటి చర్యలకు పాల్పడరని దుయ్య బట్టారు. రాష్ట్రంలో అనేక చోట్ల అంబేద్కర్ విగ్రహాలు తొలగించి రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలు పెట్టుకున్నారని, వైసీపీ నాయకులకు, జగన్ రెడ్డికి పిచ్చి పరాకాష్టకు చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.దళిత ఓట్లు కోసం అంబేద్కర్‌ను ఆకాశంలో చూపించిన జగన్-నియంత మనస్తత్వంతో సొంత నియో జకవర్గంలో ఇటువంటి అవమానకర చర్యలకు పాల్పడ్డాడన్నారు. నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ గొంతు సాగదీసుకుని ప్రేమ చూపించే జగన్‌రెడ్డి వాస్తవంలో ఎంత పెత్తందారుడో ఈ చర్యతో దళితులు అర్థం చేసుకోవాలని అఖిల్ కోరారు. రాబోయే ఎన్నికల్లో జగన్‌రెడ్డి అండ్ కోకు తగిన బుద్ధి చెప్పాలని, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే రాజ్యాంగ నిర్మాతను అవమానించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు.

## నగరంలో మంచినీరు తాగాలన్న భయమే

### కలుషిత నీరు త్రాగి మృతి చెందిన వారికి పరిహారం అందించాలి : డేగల ప్రభాకర్



గుంటూరు(చైతన్యరథం): ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతూ, వారి మృతులకు కారణమైన వైసీపీ నాయకులూ తక్షణమే రాజీనామా చేయాలని టీడీపీ గుంటూరునగర అధ్యక్షుదు డేగల ప్రభాకర్ డిమాండ్ చేశారు. గుంటూరు నగరంలో కలుషిత నీరు తాగి పద్మ 18 సంవత్సరాల బాలిక మృతి చెందటం బాధాకరమని అన్నారు. మూడు రోజుల క్రితం సంగడిగుంటకు చెందిన కొర్రపాటి ఓబులు కలుషిత నీరుతాగి మృతిచెందారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి, మేయర్ నగరంలోనే ఉంటున్నారు. రాజకీయ ప్రచార ఆర్భాటాలు, ప్రతిపక్షాలపై అవాకులు చవాకులు పేలడం తప్ప ప్రజలు ఆరోగ్యాలు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వారం రోజులుగా నగరంలో నీరు కలుషితమై ప్రజలు డయేరియా బారిన పడితే, ఆరోగ్యశాఖ మంత్రి గానీ, మేయర్ గానీ కన్నెత్తి చూడలేదన్నారు. ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేసిన కనీసం స్పందన లేదని, తాగునీరు సరిగా ఇవ్వలేని కమిషనర్ ఎందుకని ప్రశ్నించారు. కార్పొరేషన్‌లో కలుషిత నీరు సరఫరా అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. చనిపోయిన వారి కుటుంబాలకు నష్ట పరిహారం అందించాలని, చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యం, ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

## మహామేత పాదాల వద్ద రాజ్యాంగ నిర్మాత విగ్రహమా?



పులివెందుల పాత బస్టాండ్ దగ్గర వద్ద వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం పాదాల వద్ద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పెట్టడం తీవ్ర కలకలంరేపింది. 48 గంటల్లో అక్కడి నుంచి అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించాలని... లేదంటే వై.ఎస్ విగ్రహాన్ని ధ్వంసం చేస్తామని రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు హెచ్చరించారు. ఘటనకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## చేనేతల ఆత్మహత్యలు లేని ధర్మవరాన్ని చూడాలి

- హ్యాండ్ లూమ్స్‌ని కాపాడటమే టీడీపీ లక్ష్యం
- నారా భువనేశ్వరి చేనేత సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టారు
- ఈనెల 14న ధర్మవరంలో చేనేతలతో భువనేశ్వరి భేటి
- ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ప్రకటన



ధర్మవరం (చైతన్యరథం): చేనేతల ఆత్మహత్యలు లేని ధర్మవరాన్ని చూడటమే మా లక్ష్యమని తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఈనెల 14న ధర్మవరం రానున్న నేపథ్యంలో చేనేతలతో శ్రీరామ్ సమావేశమయ్యారు. పట్టణంలోని మారుతీ రాఘవేంద్ర స్వామి కల్యాణమండపంలో జరిగిన ఈ సమావేశంలో టీడీపీ నాయకులు, చేనేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఈనెల 14న ధర్మవరం చేనేతలతో భువనేశ్వరి సమావేశం కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ధర్మవరం చేనేతలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు భువనేశ్వరి దృష్టికి తీసుకెళ్దామన్నారు. ఆమె నుంచి స్పష్టమైన హామీ తీసుకునే విధంగా చేనేతలంతా కలసి రావాలన్నారు. ఇప్పటికే ధర్మవరంలో చేనేతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రీరామ్ అన్నారు. చీరలకు సరైన గిట్టుబాటు ధరలు లేక సబ్సిడీలు అందక అప్పులపాలవుతున్నారని అన్నారు. చాలా మంది అప్పుల బాధలు తాకలేక ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. వారి కుటుంబాలు అనాథలుగా మారారన్నారు. మరికొంత మంది కార్మికులు ఇతర రంగాల వైపు చూస్తున్నారని శ్రీరామ్ తెలిపారు. ఇలాంటి పరిస్థితులన్నీ మార్చాలన్న ఉద్దేశ్యంతోనే తెలుగుదేశం పార్టీ ఇప్పటి నుంచే కార్యాచరణ చేస్తోందన్నారు. చేనేతల ఆత్మహత్యల నివారణ, హ్యాండ్ లూమ్స్ పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామన్నారు. ఇప్పటికే ఈ అంశాలన్నీ చంద్రబాబు, నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లామని..వారు కూడా వీటిపై స్పష్టమైన హామీలు ఇచ్చారన్నారు. అలాగే ఇప్పుడు నారా భువనేశ్వరి దృష్టికి కూడా ఈ సమస్యలు తీసుకెళ్దామని..14వ తేది జరగబోయే సమావేశానికి పెద్ద ఎత్తున తరలిరావాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు.

## గిరిజనుల ప్రాణాలతో వైకాపా ప్రభుత్వం చెలగాటమాడింది

- గుంటూరు, సంగడిగుంట ఘటనపై రాజన్నదొర వెంటనే నోరు విప్పాలి
- గిరిజన మహిళ పద్మ మృతికి కారణమైన దోషులను శిక్షించాలి
- టీడీపీ ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ధారునాయక్ డిమాండ్



గుంటూరు (చైతన్యరథం): జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్షనేతలపై సవాళ్లు, ప్రతి సవాళ్లు విసరడం తప్ప పరిపాలనపై దృష్టి పెట్టడం లేదు. రెండు రోజుల క్రితం పదుల సంఖ్యలో కలుషిత నీరు త్రాగి అనారోగ్యం పాలై గుంటూరు జీజీహెచ్‌లో చేరితే వారికి కనీసం వైద్యం అదించలేకపోయిందని తెదేపా ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ధారు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. కలుషిత నీరు త్రాగి గిరిజన మహిళ మృతి చెందడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది. కలుషిత నీరు కారణంగా వందలాది మంది పేద ప్రజలు అనారోగ్యం పాలైతే వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి ఏం చేస్తున్నారు.? వైకాపా ప్రభుత్వంలో గిరిజనుడైన రాజన్నదొర డిప్యూటీ సీఎంగా ఉన్నారు. ఆయన ఏరోజు గిరిజనుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. గిరిజనుడై ఉండి గిరిజనుల అక్రమ కేసులు పెట్టడం తప్ప గిరిజన సమస్యలపై ఆయన ఎప్పుడూ మాట్లాడలేదు. కనీసం ఇప్పుడైన గిరిజన మహిళ చనిపోయిన తరుణంలో ఆయన నోరుతెరవాలి. గుంటూరు వచ్చి బాధితులను పరామర్శించి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరాతీయాలి. గిరిజన మహిళ పద్మ మృతికి ప్రభుత్వమే కారణమని చెప్పే దమ్ము రాజన్నదొరకు ఉందా? వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజనీని రాజన్నదొర ప్రశ్నించగలరా? అని సవాల్ విసిరారు. జీజీహెచ్‌ను సందర్శించిన ధారు నాయక్ గిరిజన యువతి పద్మ (18) మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం తక్షణమే కుటుంబ సభ్యులను ఆదుకోవాలని డిమండ్ చేసారు. సంగడిగుంట ఘటనపై ఓ కమిటీ వేసి భాద్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

## నిరంతరాయంగా ప్రత్తిపాటి ఫౌండేషన్ వైద్య శిబిరాలు

- ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



చిలకలూరిపేట (చైతన్యరథం): చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజల కోసం తమ ఫౌండేషన్ ద్వారా ఉచితవైద్య శిబిరాలు నిరంతరాయంగా నిర్వహిస్తూనే ఉంటామన్నారు మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. ఆయా గ్రామాల పరి ధిలోని కంటి సమస్య ఉన్న ప్రతిఒక్కరూ ఈ వైద్య శిబిరాలను సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. నేత్రాలు ఆరోగ్యంగా ఉంటే ఎవరి పని వారు సంతోషంగా చేసు కోగలుగుతారని.. కంటి పరీక్షలు, శస్త్రచికిత్సలు అందించడంలో శంకర్ కంటి ఆస్పత్రి దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని కొనియాడారు. ఆదివారం చిలకలూరిపేట ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన34వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి భారీస్థాయిలో స్పందన వచ్చింది. శంకర్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. లక్ష్మీ స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు, పీఎంపీ, ఆర్ఎంపీ వైద్యులు స్వచ్ఛందంగా సేవలు అందించారు. చిలకలూరిపేట నియోజకవర్గంతో పాటు పలు ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ... ఉచిత కంటి పరీక్షలతో పేదలకు ఎంతో సాంత్వన చేకూరుతోందని తెలిపారు. పేదలకు మెరుగైన కంటి వైద్య సేవలందించడమే లక్ష్యంగా ఫౌండేషన్ ద్వారా ఉచిత వైద్య శిబిరాలు నిర్వ హిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలతో పాటు అవసరమైనవారికి ఉచితంగా శస్త్రచికిత్సలు, కళ్లద్దాలు అందిస్తామని అన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా ఇప్పటివరకు 34 ఉచిత నేత్ర వైద్యశిబిరాలునిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ నెల 18న ఆదివారం విజయవాడ సెంటినీ ఆస్పత్రి సౌజన్యంతో మరో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుండె, థైరాయిడ్, కిడ్నీలు, జీర్ణాశయం సంబంధిత జబ్బులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందలు పంపిణీ చేస్తామని చెప్పారు ప్రత్తిపాటి. వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను ప్రత్తిపాటి విదుదల చేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# జగన్ రెడ్డి అరాచకాలపై లోకేశ్ పూరించిన నాధమే 'శంఖారావం' : నందం అబద్ధయ్య



మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ అరాచక పాలన, దౌర్జన్యాలను అణగదొక్కేందుకే టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం కార్యక్రమాన్ని ప్రారంభించారని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గాలలో శంఖారావం ద్వారా పర్యటిస్తారని నందం అబద్ధయ్య చెప్పారు. రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు 40 రోజుల్లో 120 నియోజకవర్గాల్లో శంఖారావం పేరుతో నారా లోకేశ్ పర్యటిస్తున్నారని అన్నారు. రోజుకు మూడు నియోజకవర్గాలలో శంఖారావం కార్యక్రమం ఉంటుందన్నారు. శంఖారావం ద్వారా వివిధ ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను తెలుసుకుంటారని తెలిపారు. శంఖారావం ద్వారా టీడీపీ, జనసేన ప్రభుత్వం ఏర్పడ్డాక చేపట్టబోయే పథకాలను వివరిస్తారని చెప్పారు. నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుండగా, ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. యువగళం ద్వారా జగన్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలపై, అరాచకపాలనపై గొంతెత్తి ప్రజలకు మద్దతుగా నారా లోకేష్ నిలిచారన్నారు. వైసీపీ నేతల అవినీతి, అన్యాయానికి వ్యతిరేకంగా 220 రోజుల పాటు 3132 కిలోమీటర్ల మేర లోకేష్ పాదయాత్ర చేశారని వ్యాఖ్యానించారు. పాదయాత్ర ద్వారా అన్ని వర్గాల ప్రజలకు భరోసా ఇచ్చారని చెప్పారు. యువగళం పాదయాత్ర దిగ్విజయం కావడంతో వైసీపీ ఎమ్మెల్యేలు అటు ఇటు పరుగులు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. వైసీపీ నాయకులు ఎన్ని కుతంత్రాలు చేసినా టీడీపీ విజయాన్ని ఆపలేరన్నారు. టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు శంఖారావం సభలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నందం అబద్ధయ్య కోరారు.

# కలుషిత నీరు తాగి మరణించిన గిరిజన ఆడబిడ్డ పద్మది ప్రభుత్వ హత్యే

◆ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి ప్రసాద్



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో అనారోగ్యాల బారినపడి అనేక మంది గిరిజనులు చనిపోతున్నారని, గిరిజనులను పొట్టన పెట్టుకుంటున్న పాపం వైసీపీ ప్రభుత్వానిదేనని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్ వైకాపా ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కలుషిత నీరు త్రాగి మరణించిన గిరిజన ఆడబిడ్డ పద్మ కుటుంబ సభ్యులను, గుంటూరు జీజీహెచ్‌ను సందర్శించి బాధితులను పరామర్శించారు. వారి ఆరోగ్య స్థితిగతులను వైద్యుల నుండి అడిగి తెలుసుకొని తగిన వైద్య సహాయం అందించాలని కోరారు. వైద్యాధికారుల నిర్లక్ష్య వైఖరి పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరులోని శారదా కాలనీలో మున్సిపల్ నీళ్ల తాగి గిరిజన ఆడబిడ్డ పద్మ మృతి చెందడం దురదృష్టకరమని, రాష్ట్రంలో గిరిజన మరణాలకు వైసీపీ ప్రభుత్వానిదే కారణమన్నారు. కలుషిత నీరు తాగి మూడ్రోజుల క్రితం సంగడిగుంట వాసి ఓబులు సైతం మరణించారు. కొన్ని రోజులుగా కలుషిత నీళ్లు వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేసినా మునిసిపాలిటీ సిబ్బంది పట్టించుకోలేదు. వాంతులు విరోచనాలతో అధికారికంగా 29 మందికి పైగా జీజీహెచ్‌లో, ప్రైవేటు ఆసుపత్రులలో వందలాది మంది చికిత్సపొందుతూ ఉంటే కలుషిత నీరు కారణం కాదంటూ ఏదో తెలియని జబ్బు వచ్చిందంటూ వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజనీ సమస్యను ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేశారు. ఆరోగ్య శాఖా మంత్రి తీరు గిరిజనుల పట్ల జగన్ రెడ్డి ప్రభుత్వం నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తోందనడానికి నిదర్శనమన్నారు. గిరిజన అభివృద్ధి, సంక్షేమాన్ని సంక్షోభంలోకి నెట్టిన వైసీపీ ప్రభుత్వం గిరిజన ఆరోగ్యాన్ని సైతం విస్మరించిందన్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబునాయుడు గిరిజనుల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యమిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో 1200 మంది గిరిజన యువతకు వైద్య మెళుకువలు నేర్పి హెల్త్ అసిస్టెంట్లుగా నియమిస్తే చంద్రబాబు నియమిస్తే.. దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వారిని తొలగించారు. ఏజెన్సీ ప్రాంతంలో రోడ్డు సదుపాయాలు సరిగా లేక డోలి మరణాలు అధికమవుతున్న నేపథ్యంలో మైదాన ప్రాంతంలో సైతం గిరిజన మరణాలు చోటుచేసుకోవడం గిరిజన జాతిని దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయి. గిరిజన మహిళ పద్మ, ఓబులు మరణాలకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సమిష్టిగా బాధ్యత వహించాలి. బాధిత కుటుంబానికి రూ.20 లక్షలు నష్టపరిహారం అందించి ప్రభుత్వం అండగా నిలవాలి. ఈ ఉదంతంపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జీజీహెచ్‌లోని బాధితులు పరామర్శించిన వారిలో గుంటూరు టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీను నాయక్, గిరిజన నాయకులు మేడ రామకృష్ణ, సాల మల్లేశ్వరరావు, బండి రాజేష్, చినుకుని విజయ, గెరక రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

# పుట్టపర్తిలో టీడీపీలోకి భారీ చేరికలు... ఆహ్వానించిన పల్లె

◆ వైసీపీని వీడి టీడీపీలో చేరిన 280 కుటుంబాలు... పసుపు మయంగా మారిన పెదబల్లి



పుట్టపర్తి (చైతన్యరథం): పుట్టపర్తి టీడీపీకి కంచుకోట అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పుట్టపర్తి రూరల్ మండలం పెదబల్లిలో మాజీ మంత్రి పల్లె సమక్షంలో వైసీపీ నుంచి సుమారు 200 కుటుంబాలు టీడీపీలోకి చేరాయి. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పల్లెతో పాటు టీడీపీ ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టీసీ నేత అంబికా లక్ష్మీనారాయణ నియోజకవర్గ పరిశీలకులు పార్థసారథి రెడ్డిలు హాజరయ్యారు. టీడీపీ మండల కన్వీనర్ విజయ కుమార్, మాజీ జడ్పీటిసి శ్రీరామ్ నాయక్, టీడీపీ సీనియర్ నాయకులు బోమ్మయ్య, పుల్లప్ప, శ్రీరామ్ రెడ్డి, తదితరుల ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరిన వారికి మాజీ మంత్రి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వ పాలనపై ఆయన మండిపడ్డారు. జగన్ పాలనంతా ప్రజలకు వంచన, దగా, మోసమని మండిపడ్డారు. వైసీపీ దుర్మార్గపు పాలనకు అంతం పలకే రోజు దగ్గర పడిందని, టీడీపీ సూపర్ సిక్స్‌తో త్వరలో ప్రజలకు మంచి రోజులు వస్తాయన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ అత్యధిక మెజారిటీతో గెలిపించుకావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏపీలో చంద్రన్న రావాలి... పుట్టపర్తిలో పల్లె రఘునాథరెడ్డి ఎమ్మెల్యే అయితే ఈ ప్రాంతం అభివృద్ధి అవుతుందని అన్నారు.

**13న నారా భువనేశ్వరి పుట్టపర్తికి రాక..**

ఈ నెల 13న పుట్టపర్తి నియోజకవర్గంలోని పుట్టపర్తి రూరల్ గాజులపల్లిలో మునిముడుగు బావయ్య, ఓడి చెరువు మండలం గాజుకుంటపల్లి చెందిన మేకల రామచంద్ర కుటుంబాన్ని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి పరామర్శించనున్నారు. నిజం గెలవాలి అనే కార్యక్రమంలో బాగంగా చంద్రబాబు నాయుడును అక్రమంగా దుర్మార్గంగా జగన్‌రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసు బనాయించి 51రోజులు జైల్లో పెట్టడాన్ని తట్టుకోలేక చనిపోయిన టీడీపీ అభిమాన కుటుంబాలను ఆమె పరామర్శించి అదుకుంటారని పల్లె తెలిపారు.

రాయదుర్గం నియోజకవర్గం డీ.హిరేహాల్ మండలం, హెూసగుడ్డంలో వైసీపీని వీడి పలువురు టీడీపీలో చేరారు వారికి మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వైసీపీ పని అయిపోయిందని వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని మండిపడ్డారు. దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందని, రాష్ట్రానికి మంచి రోజులు టీడీపీతోనే సాధ్యమన్నారు.



# జగన్ సర్కారు అరాచకాలపై లోకేష్ పూరించిన రణనినాదమే "శంఖారావం"

◆ బాపులపాడు మండలంలో వైసీపీ నుండి టీడీపీలోకి భారీ వలసలు

◆ గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం): బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ విజయవాడ రోడ్డులో గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండలంలోని బాపులపాడు, సిరివాడ, రామన్నగూడెం, వీరవల్లి, బొమ్ములూరు గ్రామాలకు చెందిన ముఖ్య వైసీపీ నాయకులు, కార్యకర్తలు 200 కుటుంబాలు వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు వారికి తెలుగుదేశం పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ...

రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు నారా లోకేష్ "శంఖారావం" అనే కీలక ప్రచారానికి శ్రీకారం చుట్టారని శంఖారావం ద్వారా ఆయా ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను ఇంటరాక్షన్ సెషన్స్ ద్వారా నమోదు చేసుకొని శంఖారావం ద్వారా బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీలోని సూపర్ - 6 పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికి నారా లోకేష్ చేరువవుతారని అన్నారు. గన్నవరం నియోజకవర్గంలో తెలుగుదేశం ప్రభంజనాన్ని జీర్ణించుకోలేని వైసీపీ కార్యకర్తలు టీడీపీ ఫ్లెక్సీలను చింపుతూ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి దౌర్జన్యాలకు తావులేదని రాబోయే రెండు నెలలు గన్నవరం నియోజకవర్గంలోని తెలుగుదేశం కార్యకర్తలు సంయమనం పాటించి గ్రామాల్లో ఐకమత్యంగా ఉండి బాబుష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ లోని సూపర్ - 6 పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్ళి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, రాష్ట్రటీడీపీ నాయకులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, చిరుమామిళ్ల సూర్యం, గుండపనేని ఉమా వరప్రసాద్, మూల్పూరి సాయి కల్యాణి, వేములపల్లి శ్రీనివాసరావు, జిల్లా టీడీపీ నాయకులు వడ్డిల్లి లక్ష్మీ, మండల టీడీపీ నాయకులు మాదాల శ్రీను, అట్లూరి శ్రీనివాసరావు, వేగే కృష్ణారావు, ఎర్రుబోయిన కుమారస్వామి, మజ్జిగ నాగరాజు, రెడ్డి శ్రీనివాసరావు, మొవ్వ వేణుగోపాల్, కొండపల్లి వెంకన్న, గరికపాటి నాగలక్ష్మీ, వల్లభనేని నాగమణి, కొండ జ్యోతి కుమారి, యమ్.పి.టి.సి సభ్యులు పునులూరు లక్ష్మీనారాయణ, కలపాల కుమార్, కలపాల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# కలుషిత నీటి మరణాలు ప్రభుత్వ హత్యలే

- మున్సిపల్ కుళాయి నీళ్లు తాగాలంటే భయపడే పరిస్థితి
- మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం అందించాలి
- ఘటనపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి : మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): నరపాలక సంస్థ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని, కలుషిత నీటి మరణాలన్నీ ప్రభుత్వ హత్యలేనని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో కాలుష్యం వెంటాడుతున్నా అధికారుల నిర్లక్ష్యం కారణంగా అమయాక ప్రజల ప్రాణాలు పెద్దసంఖ్యలో గాల్లో కలుస్తున్నాయని అన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం మాత్రం మొద్దనిద్ర వీడకపోవడం బాధాకరమన్నారు. నగరంలో కలుషిత నీరు వస్తోందని ప్రజలు కొద్ది రోజులుగా గగ్గోలు పెడుతున్నా... అధికార యంత్రాంగం స్పందించలేదన్నారు. మున్సిపల్ కుళాయిల్లో వచ్చే నీళ్లు తాగాలంటే భయపడే పరిస్థితి కల్పించారని అన్నారు. కలుషిత నీరు తాగి ఆస్పత్రి పాలైన బాధితుల్ని ఆదివారం మన్నవమోహనకృష్ణ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కలుషిత నీటి బాధితులకు వైద్యసేవలు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, శారదాకాలనీ, సంగడిగుంట, ఆనందపేట, కమ్మ శేషయ్య భవన్, సుద్దపల్లి డొంక, శ్రీనగర్, ఎటి అగ్రహారం, బ్రాడీపేట, తదితర ప్రాంతాల్లో మున్సిపల్ నీరు తాగి పలువురు వాంతులు, విరోచనాలతో అస్వస్థతకు గురవుతున్నా వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీ మాత్రం సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అనారోగ్యానికి గురైన వారందరికీ మెరుగైన వైద్యం అందిస్తున్నామని చెబుతున్నప్పటికీ... వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. వందల సంఖ్యలో బాధితులు ఉన్నప్పటికి ప్రభుత్వం బాధితుల సంఖ్యను తక్కువ చేసి చూపుతోందన్నారు. శారదాకాలనీ, శ్రీనినగర్‌కు చెందిన పలువురు స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్లో చికిత్సపొందుతున్నారని, మరికొంత మంది వేర్వేరు అర్బన్ హెల్త్ సెంటర్లకు వెళ్లి ప్రాథమిక చికిత్స తీసుకుంటున్నారని, కొంతమంది ఆర్ఎంపీల వద్ద మందులు వాడుతున్నారని వారిని ప్రభుత్వం ఇంత వరకు బాధితులుగా గుర్తించలేదన్నారు. శనివారం ఉదయం నుంచి ఇప్పటి వరకు వేర్వేరు ప్రాంతాలకు చెందిన 29 మంది గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేరారని, బాధితుల సంఖ్య గంట గంటకు పెరగడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఎక్కువమంది కడుపునొప్పి, వాంతులు, విరోచనాలతో బాధపడుతున్నారని, వీరిలో శారదాకాలనీకి చెందిన ఎం.పద్మ(18) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందని, సంగడిగుంటకు చెందిన కొర్రపాటి ఓబులేసు (59) రెండురోజుల క్రితం అస్వస్థతకు గురై గురువారం మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. ఘటనపై ప్రభుత్వం వెంటనే విచారణ కమిటీని నియమించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం అందించాలని మన్నవ మోహనకృష్ణ డిమాండ్ చేశారు. గుంటూరు నగరంలో అస్తవ్యస్థంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి పైపులైన్లను బాగు చేసి ప్రజలకు రక్షిత మంచినీటిని సరఫరా చేయాలని ఆయన కోరారు.

# గుడివాడలో పరిస్థితులు చూస్తుంటే గుండె తరుక్కుపోతుంది

- జగన్‌రెడ్డి, కొడాలి నానిలకు ఓటమి ఖాయం : వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): గుడివాడలో పరిస్థితులు చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్‌వెనిగండ్ల రాము వ్యాఖ్యానించారు. గుడివాడలో గెడ్డం గ్యాంగ్ చేస్తున్న అరాచకాలు అన్నీ, ఇన్నీ కావని, నియోజకవర్గంలో పంచభూతాలను సైతం దోచుకుంటున్నారని అన్నారు. క్యాసినో, బెట్టింగ్, గంజాయితో నియోజకవర్గాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. నియో జకవర్గంలో ఏఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టిన దాఖలాలు లేవన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని డోకిపర్రు గ్రామానికి చెందిన వైసీపీ మాజీ ఉప సర్పంచ్ పురిటిపాటి సుబ్బారావుతో పాటు పెద్ద సంఖ్యలో వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ... రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే ఆలోచన ఉన్నవారంత టీడీపీలోకి వస్తున్నారని అన్నారు. జగన్‌రెడ్డి, కొడాలి నానిలకు ఓటమి కాయమైందన్నారు. ఇన్ని అరాచకాలు చేసిన వ్యక్తికి సీఎంగా ఉండే అర్హత లేదని, 14 ఏళ్లుగా చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతూ తెలుగుజాతికి మంచి పేరు, గౌరవం తీసుకువచ్చారే తప్ప, ఎప్పుడూ అపఖ్యాతి తెచ్చుకోలేదన్నారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... రాష్ట్రాన్ని అరాచకాలమయం చేశారని మండిపడ్డారు. మన భావితరాల భవిష్యత్ బావుండాలన్న, రాష్ట్ర అభివృద్ధి తిరిగి గాడిలోపడాలన్న టీడీపీ - జనసేన కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, వల్లబనేని వెంకట్రావు, ఈడే కృష్ణరావు తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరులో వైసీపీకి భారీ షాక్... టీడీపీలోకి చేరికలు

గిద్దలూరు (చైతన్యరథం): గిద్దలూరులో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఆదివారం వైసీపీకి చెందిన పలువురు వైసీపీ నేతలు సత్యేలి కృష్ణ ఆధ్వర్యంలో 70 కుటుంబాలు ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ముత్తముల ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగురవేయాలన్నారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఇదే విషయాన్ని ప్రజలకు తెలియజేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ముత్తముల కోరారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సత్యేలి రంగయ్య, సత్యేలి కాశీ, చెక్కా సరస్వతీ, వీణా, బాదం కృష్ణ, మరియు మండల పార్టీ అధ్యక్షులు సారెడ్డి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుంటక నరసింహ యాదవ్, ఎంపీటీసీ సభ్యులు పూనూరు భూపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు దూదేకుల సైదులు, క్లస్టర్ ఇంచార్జ్ ముప్పూరి రామయ్య తదితరులు పాల్గొన్నారు.



# మెగా వైద్యశిబిరంకు అనూహ్య స్పందన

- రికార్డ్ స్థాయిలో 1100మంది పిల్లలకు వైద్య సేవలు
- ఉచితంగా మెడికల్ కిట్ల పంపిణీ చేసిన పులివర్తి సుధారెడ్డి



చంద్రగిరి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ నేత పులివర్తి నాని అదేశాలతో, పులివర్తి సుధారెడ్డి పర్యవేక్షణలో వారి కోడలు డాక్టర్ పులివర్తి త్రిష్యరెడ్డి నిర్వహిస్తున్న మెగా వైద్యశిబిరంకు అనూహ్య స్పందన వస్తుంది. పాకాల పట్టణంలో డాక్టర్ పులివర్తి త్రిష్యరెడ్డి ఆదివారం మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ... గతవారం దామల చెరువులో నిర్వహించిన మెడికల్ క్యాంపుకు మంచి స్పందన వచ్చింది. చిన్నపిల్లల దంత సమస్యలు, ఈఎన్టీ, ఇతర సమస్యలకు వైద్య సేవలు అందిస్తున్నాం. ఈమధ్య కొందరు టైం పాస్ కోసం మెడికల్ క్యాంపు పెట్టారు. అర లీటరు బ్లడ్ తీసుకుని, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్లను తీసుకుని దొంగ ఓట్లు నమోదుకు ఉపయోగించుకున్నారు. ప్రపంచంలో ఎక్కడా ఉచిత మెడికల్ క్యాంపుకు ఆధార్ కార్డులు తీసుకోరు. ఒక్క చంద్రగిరి నియోజకవర్గంలోనే ఇలాంటి ఘటనలు జరిగాయి. ఇది మంచి మనసుతో పిల్లలు కోసం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు. అలాగే మల్టీ విటమిన్ సిరప్, ప్రోటీన్ పౌడర్, దగ్గు మందు, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ఉన్న మెడికల్ కిట్స్ అందజేశామని ఆమె చెప్పారు. ఎక్కువ మంది పిల్లలకు తాగునీరు కారణంగా సమస్యలు వస్తున్నాయి. మనం తాగే నీరు కలుషితం కావటం కారణంగా వాంతులు, విరోచనాలు అవుతుంటాయి. నియోజక వర్గంలో చాలా చోట్ల సురక్షితమైన మంచి నీరు లభించడం లేదు. దీనికి తోడు కాలువలు శుభ్రం చేయకపోవడం కారణంగా దుర్వాసనతో రోగాలు వస్తున్నాయి. చాలా ప్రాంతాల్లో డ్రైనేజీతో తాగునీరు కలవటం ద్వారా సమస్యలు తలెత్తుతున్నాయి. ఒకరిని విమర్శించడానికి చెప్పడం లేదు. ఇవి ఇక్కడి వాస్తవ పరిస్థితులు. చాలా ప్రాంతాల్లో కలుషితమైన నీరు ఎక్కువగా ఉంది. పిల్లలకు వేడినీళ్లు ఇవ్వాలి. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాలువలు శుభ్రం చేయించడం, మంచి నీరు అందించడం వంటి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. రాబోవు కాలంలో కూడా వైద్యం, విద్యకు ప్రాధాన్యత ఇస్తాం. హాస్పిటల్‌లో వైద్యులు, నర్సులు, మందులు లేవు. అత్యవసరమైతే పట్టణాలకు పరుగులు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. పాకాలలో హాస్పిటల్ అభివృద్ధి చేస్తూ చిన్నపిల్లల కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తాం. 10 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వహిస్తున్న చెవిరెడ్డి ఏమి చేయరు... చేయలేరు. ఏదైనా ఒక పని చేస్తే పదిమందికి ఉపయోగపడే విధంగా ఉండాలి. సిమెంట్ బల్లలు, సూచిక బోర్డులు వల్ల ప్రచారం తప్ప ప్రజాప్రయోజనం ఉండదని పులివర్తి సుధారెడ్డి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను నమ్మించి ద్రోహం చేసిన జగన్

- జయహెూ బీసీ కార్యక్రమంలో మండిపడ్డ కాలవ శ్రీనివాసులు




రాయదుర్గం: గుమ్మగట్ట మండలం, కలుగోడు గ్రామంలో "జయహెూ బీసీ"కార్యక్రమంలో మాజీమంత్రి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, అనంతపురం టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీసీలందరూ ఏకమై తెలుగుదేశంపార్టీని అధికారంలోకి తీసుకు రావాలని పిలుపునిచ్చారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి ఐదేళ్లలో బీసీలకు చేసిందేమీ లేదన్నారు. ఓట్ల కోసం జగన్‌రెడ్డీ బీసీ పేరును వాడుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో బీసీలకు సబ్సిడీ ద్వారా బీసీలకు లోన్ ఇచ్చిన ఘనత టీడీపీ దేనన్నారు. తెలుగుదేశం పార్టీలో బీసీలకు పెద్దపీట వేశామన్నారు. బీసీలను ఆర్థికంగా జగన్ అణగదొక్కడని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# రూ.10 ఇచ్చి రూ.100 లాగేస్తున్న జగన్ సర్కార్

◆ వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి సాగనంపాలి : కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): ఒకచేత్తో రూ.10 ఇచ్చి... మరో చేత్తో రూ.100 లాక్కుంటున్న వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఇంటికి సాగనంపాలని, ప్రజా సమస్యలపై తన పోరాటం ఆగదన్నారు. 15 నెలల అధికారాన్ని సైతం వదులుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నాను అని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్, రామకోటయ్యనగర్‌కు చెందిన షేక్ షఫీ, షేక్ పఠాన్ జాకీర్, పసుపులేటి రాఘవులు, పసుపులేటి అనిల్, గజ్జల రాము, బొమ్మ కోటేశ్వరరావు వారి మిత్రబృందం కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారికీ పార్టీ కండువాకప్పి తెలుగుదేశంపార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గత 9 సంవత్సరాలుగా నిరంతరం పిలిస్తే పలికే ఎమ్మెల్యేగా ప్రజల మధ్యలోనే ఉన్నానని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నా శక్తికి మించి పనిచేశానని కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అక్కచెరువుపాడు గురుకుల పాఠశాల పూర్తికాక అక్కడ చదివే విద్యార్థులు ఆటోనగర్ షెడ్లలో మగ్గుతున్నారు... టీడీపీ రాగానే అక్కచెరువుపాడు గురుకుల పాఠశాలను పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిద్ధం అంటూ మరో కొత్త నాటకం



పెడన (చైతన్యరథం): వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి తీసుకుంటున్న అసంబద్ధ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరడం శుభపరిణామం అనియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ వ్యాఖ్యానించారు. ఆదివారం పెడన రూరల్ మండలం నందిగామ పంచాయితీలో వైసీపీ కార్యకర్తలు 40 కుటుంబాలు టీడీపీలో చేరారు. వారికి కృష్ణ ప్రసాద్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐదేళ్లుగా రాష్ట్రం సర్వనాశమైందని, ఎక్కడ అభివృద్ధి అనేది కనిపించడం లేదన్నారు. పంటలకు గిట్టుబాటు ధర లేదన్నారు. 'జగన్ సిద్ధం అంటావ్ ... దేనికి సిద్ధం..? జైలుకి వెళ్లడానికి సిద్ధమా? సొంత బాబాయ్‌ని లేపేశారు.. ఇంకెంత మందిని లేపేయడానికి సిద్ధం? జగన్ కొత్త నాటకం మొదలెట్టారు. అదే డీఎస్సీ. మోసానికి, కుట్ర, దగాకి ప్యాంట్ షర్ట్ వేస్తే జగన్‌లా ఉంటుంది. ప్రతిపక్షంలో 17 వేలు పోస్ట్ లు ఉన్నాయి. ఇప్పుడు 6 వేలు అంటున్నారు. టీడీపీ లక్షా డెబ్బై వేలు టీచర్ పోస్టులను భర్తీ చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు బానిసలుగా బతుకుదామా? : కొల్లు

◆ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపాలి



కోవూరు (చైతన్యరథం): బీసీలు బానిసలుగా బతకాల్సిందేనా? తిరగబడి ఈ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని మాజీమంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. ఆదివారం కోవూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "జయహో బీసీ" కార్యక్రమంలో కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీసీ వ్యతిరేక ప్రభుత్వానికి ఇంకా 60 రోజులే మిగిలి ఉన్నాయని అన్నారు. రాబోయే ఎన్నికలలో వాడ వాడల టీడీపీ జెండా ఎగరువేసి బీసీ వర్గాలు ముఖ్యపాత్ర పోషించే రోజు వస్తుందన్నారు. బీసీలు అంతా ఏకతాటిపైకి వచ్చి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపాలన్నారు. బీసీలు గొంతు ఎత్తుతుంటే తాడేపల్లిలో జగన్‌కి దడ.. పుట్టిందని, అందుకే బీసీలను అడుగడుగునా అడ్డుకుంటూ అక్రమ అరెస్టులు చేస్తున్నాడని అన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు జరిగిన అన్యాయాలను వివరిస్తూ రాబోయే తెలుగుదేశం ప్రభుత్వం కల్పించే హక్కులను తెలియజేసేందుకే రాష్ట్రవ్యాప్తంగా జయహో బీసీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. బలహీన వర్గాల ప్రజలు బతికే హక్కు లేదా? బీసీలను అక్రమ అరెస్టులు చేస్తే భయపడతావ్ అనుకున్నావేమో జగన్‌రెడ్డి... భయం మా బీసీల బయోడేటా లోనే లేదు అని అన్నారు. టీడీపీ కుటుంబ సభ్యుల్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామన్నారు. మీకు అండగా తెలుగుదేశంపార్టీ, జనసేన ఉంటాయన్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు,మైనార్టీలనే కాకుండా సొంత సామాజిక వర్గాన్ని కూడా జగన్ నట్టేట ముంచాడు అని మండిపడ్డారు. 2024లో తెలుగుదేశం - జనసేన ఉమ్మడి ప్రభుత్వం తథ్యమని అన్నారు.

# జగన్‌కు వచ్చే ఎన్నికల్లో బీసీలే తగిన గుణపాఠం చెప్పాలి : ఇంటూరి

కందుకూరు (చైతన్యరథం): బీసీలను అన్ని విధాలుగా మోసం చేసిన జగన్ మోహన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. టీడీపీ ఆధ్వర్యంలో లింగసముద్రంలోని వేముల అంజయ్య కళ్యాణ మండపంలో జయహో బీసీ కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో బిసి సోదర సోదరీమణులు తరలివచ్చి వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదుగుదలకు ఎన్నో అవకాశాలు కల్పించిందని గుర్తు చేశారు. చంద్రబాబు అనేకమంది బీసీలకు మంత్రి పదవులు ఇచ్చి గౌరవించడంతోపాటు ప్రతి ఏడాది బడ్జెట్లో అధికంగా నిధులు కేటాయించారని తెలిపారు. తెలుగుదేశం అంటేనే బీసీల పార్టీ అన్నట్లుగా 14 సంవత్సరాల చంద్రబాబు పరిపాలన సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో అనేక మంది టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ - జనసేన కూటమితో వైసీపీ శిబిరంలో కలవరం



రామచంద్రపురం (చైతన్యరథం): టీడీపీ - జనసేన కూటమితో వైసీపీ శిబిరంలో కలవరం మొదలైందని, ఎన్నికలు ఎప్పుడు వచ్చిన వైసీపీ ఓడిపోవడం ఖాయమని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం వ్యాఖ్యానించారు. ఆదివారం రామచంద్రపురం రూరల్ మండలం చోడవరం గ్రామంలో జనసేన ఇన్‌ఛార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్‌తో కలిసి బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. దోచుకోవడమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన అరాచకం రాజ్యమేలుతున్నారని రాష్ట్రాభివృద్ధి కోసం వైసీపీ చేసింది శూన్యమన్నారు. రాష్ట్రానికి పూర్వవైభవం రావాలంటే టీడీపీ - జనసేన కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని రెడ్డి సుబ్రహ్మణ్యం కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యమా? రాచరికమా?



పులివెందుల (చైతన్యరథం): తమకు న్యాయం చేస్తాడని నమ్మి ఓట్లు వేసిన జనాన్ని జగన్ నమ్మించి మోసం చేశాడని నియోజకవర్గ టీడీపీ నేత బీటెక్ రవి వ్యాఖ్యానించారు. ఆదివారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుడిపాలెంలో బాబు షూర్యటి - భవిష్యత్ గ్యారెంటీ ఎన్నికల ప్రచారంలో" భాగంగా ఎర్రగుడిపాలెంలో ఇంటింటికి తిరుగుతూ టీడీపీ - జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని పథకాలను బీటెక్ రవి వివరించారు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పులివెందులలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని పులివెందుల ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీటెక్ రవి సతీమణి మారెడ్డి లతరెడ్డి, పులివెందుల మున్సిపాలిటీ టీడీపీ నాయకులు కార్యకర్తలు ఆయా మండల నేతలు పాల్గొన్నారు.

# జగన్ అరాచకాలపై లోకేశ్ శంఖారావం



నరసరావుపేట (చైతన్యరథం): జగన్మోహన్‌రెడ్డి నాలు గున్నరేళ్లుగా చేసిన అరాచక అటవిక పాలనపై నారా లోకేశ్ పూరించిన సింహనాధమే శంఖారావమని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ చదలవాడ అరవింద బాబు అన్నారు."బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం నరసరావుపేట మండలం పెద్ద తురకపాలెం గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని వైసీపీ పాలనపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా చదలవాడ మాట్లాడుతూ... యువగళమే జనగళమై సాగిన నారా లోకేశ్ పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు.యువత భవిత కోసం గళం వినిపించి భావి తరాలకు బాసటగా రానున్న తరాల నాయకుడుగా ఎదిగిన నారా లోకేశ్ చారిత్రాత్మక పాదయాత్ర నిర్వహించారని కొనియాడారు.కుప్పం నుంచి మొదలైన మహా పాదయాత్ర అంచలంచెలుగా, అవరోధాలను అధికమించి సాగిందని, నిరుద్యోగులకు బాసటగా,నిత్యావసర ధరలతో నరకయాతన అనుభవిస్తున్న ప్రజల ఆర్తనాదాలు వింటూ వారికి ధైర్యం చెప్పిన నాయకుడిగా నిలిచారన్నారు.పాదయాత్రలో పర్యటించని నియోజకవర్గాలకు శంఖారవం నినాదంతో జగన్ దౌర్జన్యాలు లోకేశ్ తెలియజేయనున్నారని పేర్కొన్నారు.వైసీపీ నేతల భరతం పట్టటానికి యువకెరటం వస్తుందన్నారు. పట్టణ, మండల, గ్రామ పార్టీ నాయకులు, తెలుగు మహిళలు,జనసేన నాయకులు పాల్గొన్నారు.



# మ్యాక్స్‌వెల్ విధ్వంసం..

***టీ 20లో వెస్టిండీస్‌పై మెరుపు సెంచరీ రోహిత్ శర్మ ప్రపంచ రికార్డు సమం***

అడిలైడ్: స్టార్ బ్యాట్స్‌మెన్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ విధ్వంసంతో వెస్టిండీస్‌తో జరిగిన రెండో టీ 20 మ్యాచ్‌లో అస్ట్రేలియా ఘన విజయం సాధించింది. అడిలైడ్‌లోని ఓవల్ మైదానంలో వెస్టిండీస్‌పై 2వ టీ20 మ్యాచ్‌లో మ్యాక్స్‌వెల్ చెలరేగి ఆడాడు. కేవలం 50 బంతుల్లోనే మెరుపు శతకాన్ని నమోదు చేశాడు. ఏకంగా 8 సిక్సర్లు, 12 ఫోర్లతో 120 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దీంతో టీ20 కెరీర్‌లో 5వ సెంచరీ నమోదు చేసిన గ్లేన్ మ్యాక్స్‌వెల్.. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ప్రపంచ రికార్డును సమం చేశాడు. టీ20 ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు నమోదు చేసిన ఆటగాళ్ల జాబితాలో హిట్‌మ్యాన్ రోహిత్ వర్మ సరసన మ్యాక్స్‌వెల్ నిలిచాడు. చెరో 5 సెంచరీలతో ఇద్దరూ సమంగా నిలిచారు. కాగా మ్యాక్స్‌వెల్ విధ్వంసంతో నిర్ణీత 20 ఓవర్లలో ఆస్ట్రేలియా ఏకంగా 241 పరుగుల భారీ లక్ష్యాన్ని ప్రత్యర్థి ముందుంచింది. షమర్ జోసెఫ్ బౌలింగ్‌లో మ్యాక్స్‌వెల్ ఏకంగా 109 మీటర్ల సిక్సర్ బాదాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 209 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలయింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆస్ట్రేలియా వరుసగా రెండు మ్యాచ్‌లు గెలిచి సిరీస్ చేజిక్కించుకుంది.

***టీ20ల్లో అత్యధిక సెంచరీలు నమోదు చేసిన ఆటగాళ్ల జాబితా ఇదే..***

1.రోహిత్ శర్మ-5 శతకాలు(143 ఇన్నింగ్స్)
2. గ్లెన్ మ్యాక్స్‌వెల్ - 5 (94 ఇన్నింగ్స్)
3.సూర్యకుమార్ యాదవ్-4 (57 ఇన్నింగ్స్)
4. బాబర్ ఆజం - 3 (103 ఇన్నింగ్స్)
5. కోలిన్ మన్రో - 3 ( 62 ఇన్నింగ్స్).

# తుది మెట్టుపై బోల్తా

- సీనియర్ల బాటలోనే భారత జూనియర్లు కూడా..!
- అండర్-19 వరల్డ్ కప్‌ను ఆసీస్‌కు అప్పగించేశారు!
- ఫైనల్‌లో 79 పరుగుల తేడాతో ఓడిన భారత్
- 254 పరుగుల లక్ష్యఛేదనలో 174 పరుగులకు ఆలౌట్

సీనియర్ల దారిలోనే జూనియర్లూ వరల్డ్ కప్‌ను ఆస్ట్రేలియా చేతుల్లో పెట్టేశారు. గత ఏడాది భారత్ గడ్డపై జరిగిన ఐసీసీ వన్డే వరల్డ్ కప్ ను ఆస్ట్రేలియా గెలుచుకోవడం తెలిసిందే. ఆ మెగా టోర్నీలో ఫైనల్ వరకు అన్ని మ్యాచ్ లు గెలుస్తూ వచ్చిన టీమిండియా... ఆఖరి మెట్టుపై బోల్తాపడింది. ఆస్ట్రేలియా చేతిలో ఘోరంగా ఓడిపోయింది. ఇప్పుడు దక్షిణాఫ్రికాలో జరిగిన అండర్-19 వరల్డ్ కప్ లోనూ అదే ఫలితం ఎదురైంది.

ఆదివారం బెనోనీలో జరిగిన ఫైనల్లో భారత్ కుర్రాళ్ల జట్టు 79 పరుగుల తేడాతో చిత్తుగా ఓడింది. లక్ష్యం పెద్దదేమీ కానప్పటికీ, కుర్రాళ్లు ఒత్తిడికి లోనై



వికెట్లు అప్పగించేశారు. 254 పరుగుల లక్ష్యఛేదనలో భారత్ 43.5 ఓవర్లలో 174 పరుగులకే కుప్పకూలింది.

ఆదర్శ్ సింగ్ 47, హైదరాబాద్ ఆటగాడు మురుగన్ అభిషేక్ 42, ముషీర్ ఖాన్ 22 పరుగులతో ఫర్వాలేదనిపించారు. టోర్నీలో పరుగుల వర్షం కురిపించిన కెప్టెన్ ఉదయ్ సహారన్ (8), సచిన్ దాస్ (9), అర్షిన్ కులకర్ణి (3) కీలకమైన ఫైనల్లో విఫలం కావడం జట్టు అవకాశాలపై తీవ్ర ప్రభావం చూపింది. ప్రియాన్షు మోలియా 9 పరుగులు చేయగా, హైదరాబాద్ వికెట్ కీపర్ బ్యాటర్ ఆరవెల్లి అవనీశ్‌రావు(0) డకౌట్ అయ్యాడు. ఆసీస్ బౌలర్లలో మాలీ బియర్డ్ మాన్ 3, రాఫ్ మెక్ మిలన్ 3, కల్లమ్ విల్డర్ 2, చార్లీ ఆండర్సన్ 1, టామ్ స్ట్రాకర్ 1 వికెట్ తీశారు.

ఇప్పటికే ఐసీసీ వన్డే వరల్డ్ కప్ ఛాంపియన్స్, టెస్ట్ ఛాంపియన్ షిప్ విజేత, మహిళల వన్డే, మహిళల టీ20 వరల్డ్ కప్‌ల విజేతగా ఉన్న ఆస్ట్రేలియా ఖాతాలో ఇప్పుడు అండర్-19 వరల్డ్ కప్ కూడా చేరింది.

# సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో అదరగొట్టిన సన్‌రైజర్స్

**వరుసగా రెండో ఏడాదీ టైటిల్ కైవసం**

కేప్‌టౌన్: భారత్‌లో జరిగే ఐపీఎల్ టోర్నమెంట్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ ఎప్పుడూ అభిమానులను నిరుత్సాహపరుస్తూనే ఉంటుంది. ప్రతిభావంతులకు కొదవలేనప్పటికీ గత కొన్ని సీజన్లుగా ఆ జట్టు ప్రదర్శన ఏమంత ఆశాజనకంగా లేదు. 2023 సీజన్‌లో మరీ దారుణంగా ఆడారు. కానీ, అది ఐపీఎల్ వరకే!

సన్ రైజర్స్ యాజమాన్యానికి దక్షిణాఫ్రికా టీ20 టోర్నీ ఎస్ఏ20 లీగ్ లోనూ ఓ జట్టు ఉంది.ఆ టీమ్ పేరు సన్ రైజర్స్ ఈస్టర్న్ కేప్. ఐపీఎల్‌లో సన్ రైజర్స్‌కు నాయకత్వం వహించిన ఐడెన్ మార్‌క్రమ్ ఈసన్ రైజర్స్ ఈస్టర్న్ కేప్‌కు కూడా కెప్టెన్. అతడి నాయకత్వంలోనే ఎస్ఏ 20 లీగ్‌లో 2023 సీజన్ టైటిల్ నెగ్గిన సన్ రైజర్స్, ఈ ఏడాది కూడా కుమ్మేసింది.

సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో సన్‌రైజర్స్ జట్టు వరుసగా రెండో సీజన్‌లోనూ అదరగొట్టింది. ఎయిడెన్ మార్‌క్రమ్ కెప్టెన్సీలోని సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ వరుసగా రెండో సారి ఛాంపియన్‌గా నిలిచింది. ఏక పక్షంగా జరిగిన ఫైనల్ పోరులో డర్బన్ సూపర్ జెయింట్స్‌పై సన్‌రైజర్స్ ఘనవిజయం సాధించింది.బ్యాటింగ్,బౌలింగ్‌లో దుమ్ము లేపిన సన్ రైజర్స్ 89 పరుగుల భారీ తేడాతో గెలిచి ట్రోఫీని దక్కించుకుంది. సౌతాఫ్రికా టీ20 లీగ్ గతేడాదే



ప్రారంభంకాగా ఇప్పటివరకు జరిగిన రెండు సీజన్లలో సన్‌రైజర్స్ జట్టే విజేతగా నిలవడం గమనార్హం. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 204 పరుగుల భారీ స్కోర్ సాధించింది. రెండో ఓవర్లోనే ఓపెనర్ డేవిడ్ మలాన్(6) వికెట్ కోల్పోయినప్పటికీ.. రెండో వికెట్‌కు జోర్డాన్ హెర్మాన్(42), టామ్ అబెల్(55) కలిసి 52బంతుల్లోనే 90పరుగులు జోగించారు. అయితే వీరిద్దరిని 11వ ఓవర్లో కేశవ్ మహారాజ్ పెవిలియన్ చేర్చాడు. దీంతో 106పరుగులకు సన్ రైజర్స్ 3 వికెట్లు కోల్పోయింది.

అనంతరం కెప్టెన్ ఎయిడెన్ మార్‌క్రమ్, ట్రిస్టన్ స్టబ్స్ కలిసి నాలుగో వికెట్‌కు అజేయంగా 55బంతుల్లోనే 98 పరుగులు జోడించారు.దీంతో జట్టు స్కోర్ 200 దాటింది. 4 ఫోర్లు, 3 సిక్సులతో 30బంతుల్లోనే 56 పరుగులు చేసిన స్టబ్స్, 3 ఫోర్లు, 2 సిక్సులతో 26 బంతుల్లోనే 42 పరుగులుచేసిన మార్‌క్రమ్ నాటౌట్‌గా నిలిచారు. సూపర్ కింగ్స్ బౌలర్లలో కేశవ్ మహారాజ్ 2, టోప్లీ ఒక వికెట్ తీశారు.

అనంతరం 205 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన డర్బన్ సూపర్ జెయింట్స్ ఏ దశలోనూ గెలిచేలా కనిపించలేదు. సన్‌రైజర్స్ బౌలర్ల ధాటికి ఆరంభం నుంచే వరుసగా వికెట్లు కోల్పోయింది. దీంతో 17 ఓవర్లు మాత్రమే బ్యాటింగ్ చేసి 115 పరుగులకే కుప్పకూలింది. 38 పరుగులు చేసిన వియాన్ ముల్డర్ ఆ జట్టులో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. 5 వికెట్లతో చెలరేగిన మార్కో జాన్సన్ సూపర్ కింగ్స్ నడ్డి విరిచాడు. డేనియల్ వోరల్, ఒట్నీల్ బార్ట్‌మాన్ రెండేసి వికెట్లు, సైమన్ హార్మర్ ఒక వికెట్ తీశారు. హాఫ్ సెంచరీతో చెలరేగిన టామ్ అబెల్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ సీజన్ మొత్తంలో 447 పరుగులు చేసిన హెన్రిచ్ క్లాసెన్‌కు ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ దక్కింది.

# బ్రేకప్ బాధ నుంచి బయటపడేందుకు ఐదేళ్లు పట్టింది

***-'బేబీ' హీరో ఆనంద్ దేవరకొండ***



హీరో విజయ్ దేవరకొండ తమ్ముడు ఆనంద్ దేవరకొండ గత ఏడాది బేబీ సినిమాతో మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. దొరసాని సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టి, బేబీ మూవీతో బ్లాక్‌బస్టర్ హిట్‌ను సొంతం చేసుకున్న ఆనంద్ దేవరకొండ తాజాగా తన బ్రేకప్ విషయాన్ని బయటపెట్టాడు. ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన లవ్, బ్రేకప్ విషయాన్ని పంచుకుని ఉద్వేగానికి లోనయ్యాడు.

తాను ప్రేమించిన అమ్మాయి ఉన్నత చదువుల కోసం అమెరికాలోని చికాగో వెళ్తే తాను కూడా వెళ్లాలని అనుకున్నట్టు చెప్పాడు. అక్కడికి వెళ్తే ఇద్దరం కలిసి ఉండొచ్చని భావించానన్నాడు. అందుకోసం చికాగోలోని టాప్-5 ఇంజినీరింగ్ కాలేజీలకు దరఖాస్తు చేసుకుంటే ఓ దాంట్లో సీటు వచ్చిందని చెప్పాడు.

అక్కడికి వెళ్తే ఇద్దరం కలిసి ఉండొచ్చని అనుకున్నానని, కానీ అక్కడకు వెళ్లాక కథ అడ్డం తిరిగిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అక్కడ వ్యవహారం బెడిసికొట్టిందని, తన గుండె పగిలిందని చెప్పుకొచ్చాడు. ఆ బ్రేకప్ బాధ నుంచి బయటపడేందుకు తనకు ఏకంగా నాలుగైదేళ్లు పట్టినట్టు వివరించాడు. తాను నిజాయతీగా ప్రేమించినా ఫలితం లేకుండా పోయిందని, అది తనను చాలా బాధపెట్టిందని చెబుతూ ఎమోషనల్ అయ్యాడు.

## దర్శకుల సంఘం అధ్యక్షుడిగా వీరశంకర్

తెలుగు సినీ దర్శకుల సంఘం అధ్యక్షుడిగా దర్శకుడు వీరశంకర్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్ ఫిల్మ్ ఛాంబర్‌లో జరిగిన ఎన్నికల్లో వీర శంకర్ ప్యానల్ విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో వీర శంకర్, సముద్ర ప్యానళ్లు బరిలోకి దిగాయి. దర్శకుల సంఘంలో 1500 మంది యాక్టివ్ మెంబర్స్ ఉన్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరిగింది. సాయంత్రం 5 గంటలకే ఫలితాలు వెల్లడించారు. వీర శంకర్ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. మొత్తం 1113 ఓట్లు పోల్ కాగా, ఇందులో వీరశంకర్‌కు 536, సముద్రకు 304 వచ్చాయి. దర్శకుల సంఘం అధ్యక్షుడిగా వీరశంకర్, ఉపాధ్యక్షులుగా వశిష్ఠ, సాయి రాజేష్, జనరల్ సెక్రటరీలుగా మద్దినేని రమేష్, సుబ్బారెడ్డి. ట్రెజరర్‌గా పీవీ రమణారావు ఎంపికయ్యారు.

# అదృష్టం కలిసి వస్తే..

దేనికైనా అదృష్టం కలిసిరావాలంటారు. తమిళ హాస్య నటుడు పుగళ్‌కు బాగా కలిసి వచ్చింది. ఒకప్పుడు చెన్నైలోని ప్రసాద్ ల్యాబ్ ఎదురుగా పుగళ్ కార్లుతుడ్రం చేశారు. ఇప్పుడు అదే ల్యాబ్ ప్రివ్యూ థియేటర్‌లో ఆయన హీరోగా నటించిన చిత్రం ఆడియో రిలీజ్ వేడుక జరగటం దీనికి నిదర్శనం. జీ4 స్టూడియోస్ సమర్పణలో ఎస్.రాజారత్నం, డి.జెఫా జోన్స్ నిర్మాణంలో జె.సురేష్ దర్శకత్వంలో 'కుక్ విత్ కోమాలి' ద్వారా ఫేమస్ అయిన పుగళ్ తొలిసారి హీరోగా నటించిన చిత్రం 'మిస్టర్ జూ కీపర్'. పులిని రక్షించడానికి కష్టపడే ఒక సాదాసీదా వ్యక్తి ఎదుర్కొనే సమస్యల చుట్టూ కేంద్రీకృతమై ఈ చిత్రం స్క్రీన్‌ప్లే సాగుతుంది. ఈ చిత్రం ఆడియో, ట్రైలర్ రిలీజ్‌ను తాజాగా చెన్నైలో విడుదల చేశారు. ఇందులో పలువురు సినీ ప్రముఖులు పాల్గొని పుగళ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో హీరో పుగళ్ మాట్లాడుతూ... "ఇదే ప్రసాద్ ల్యాబ్ ఎదురుగా కార్లు శుభ్రం చేసిన నేను... ఇప్పుడు ఇదే ల్యాబ్‌లో నా చిత్రం ఆడియో రిలీజ్ వేడుక జరుపుకోవడం జీవితంలో మరిచిపోలేని జ్ఞాపకం.ఎంతో సంతోషంగా ఉంది. దర్శకుడు ఒకరోజు నన్ను పిలిచి... నీవు హీరో, పులితో ఫైట్ చేయాలి. పైగా యువన్ శంకర్‌రాజా సంగీతం అని చెప్పడంతో నోట మాట రాలేదు. అయితే, ఒక ఏడాది పాటు షూటింగ్ ప్రారంభం కాలేదు. ఆ తర్వాత నిజంగానే ఒక పులిని తీసుకొచ్చి అంబులెన్స్‌లో కట్టేసి నటించమ న్నారు. ఒరిజినల్ పులితో కలిసి నటించాను. ఈ చిత్ర కథపై నమ్మకంపెట్టి పూర్తి సహాయ సహకారాలు అందించిన నిర్మాతకు ధన్యవాదాలు. నా సరసన నటించేందుకు అనేక మంది హీరోయిన్లు నిరాకరించినప్పటికీ స్టోరీపై ఉన్న బలమైన నమ్మకంతో సమ్మతించిన హీరోయిన్ షిరిన్‌కు ధన్యవాదాలు అన్నారు.

హీరోయిన్ షిరిన్ మాట్లాడుతూ... 'ఇలాంటి చిత్రంలో నటించేందుకు అవకాశంకల్పించిన దర్శకనిర్మాతలకు కృతజ్ఞతలు. హీరోగా మారిన పుగళ్‌కు శుభాకాంక్షలు' అని పేర్కొన్నారు. దర్శకుడు సురేష్ మాట్లాడుతూ...'ఈ చిత్రానికి వెన్నెముక యువన్‌శంకర్‌రాజా.పాతికేళ్ల నుంచి స్నేహితులం. ఈస్టోరీ తొలుత వినిపించింది యువన్‌కే. ఆ తర్వాత ఓ టీవీ షోలో పుగళ్‌ను చూశా. అప్పుడే అతన్ని హీరోగా చేసి ఈ సినిమాను తెరకెక్కించాలని నిర్ణయం తీసుకున్నా. పుగళ్‌కు ఇది మంచి అవకాశం. నిజమైన పులితో షూటింగ్ చేయడం ఒక పాఠం. హీరోయిన్ షిరిన్‌కు ధన్యవాదాలు' అని పేర్కొన్నారు. అలాగే, నిర్మాతలు, ఇతర యూనిట్ ఈ కార్యక్రమంలో సభ్యులు ప్రసంగించారు.

